




RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY
సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ బుధవారం 17-07-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 186 పేజీలు : 4 వెల : రూ 2-00


## ఆసుపత్రికి బిఆర్ఎస్ ఎంఎల్ సి కవిత తరలింపు



న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బిఆర్ఎస్ కవిత తీహార్ జైలులో ఉన్నారు. కాగా ఆమె నేడు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. దాంతో మెను జైలు నుంచి దీన్ దయాళ్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. కవిత గత 100 రోజులుగా తీహార్ జైలులో ఉన్నారు. అయితే ఆమెకేమైంది? ఆమె ఆరోగ్య పరిస్థితి ఏమిటి వంటి విషయాలు తెలియాల్సి ఉంది.

## నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో మరో ఇద్దరిని అరెస్ట్ చేసిన సీబీఐ

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్ యూజీ 2024 పేపర్ లీకేజీ అంశం ప్రస్తుతం దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. ఈ అంశంపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (అఃఎ) ముమ్మరంగా దర్యాప్తు చేపడుతోంది. ఇప్పటికే కేసుతో సంబంధం ఉన్న పలువురిని అరెస్ట్ చేసి విచారిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో ఇద్దరిని సీబీఐ అరెస్ట్ చేసింది.అరెస్టైన వారిని బీహార్‌లోని పాట్నాకు చెందిన పంకజ్ కుమార్, జార్ఖండ్‌లోని హజారీబాగ్‌కు చెందిన రాజు సింగ్‌గా గుర్తించారు. పంకజ్ కుమార్ పేపర్ లీక్ మాఫియాలోని వ్యక్తిగా అధికారులు భావిస్తున్నారు. ఇతడు నీట్–యూజీ ప్రశ్నపత్రాలను దొంగలించినట్లు ఆరోపించారు. ఇక ప్రశ్నపత్రాన్ని లీక్ చేయడంలో పంకజ్‌కు రాజు సహాయం చేసినట్లు భావిస్తున్నారు. ప్రస్తుతం వీరిద్దరినీ అదుపులోకి తీసుకున్న సీబీఐ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న రాకీ అలియాస్ రాకేష్ రంజన్‌తో సహా మరో 13 మంది నిందితులను సీబీఐ జూలై 12న బీహార్‌లో కస్టడీలోకి తీసుకున్న




విషయం తెలిసిందే.మరోవైపు నీట్–యూజీ పరీక్షల్లో అవకతవకలపై దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం గత గురువారం విచారణ జరిపిన విషయం తెలిసిందే. కేంద్రం, ఎన్‌టీఏ దాఖలు చేసిన అఫిడవిట్లను సుప్రీంకోర్టు స్వీకరించింది. ఈ కేసులో వాదనలు జరిగే ముందు అఫిడవిట్లను పరిశీలించాల్సి ఉండడంతో సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణను జులై 18 (గురవారానికి)కి వాయిదా వేసింది. కేంద్రం, ఎన్‌టీఏ దాఖలు చేసిన అఫిడవిట్లపై పిటిషనర్లు స్పందనను దాఖలు చేయాల్సి ఉండగా.. విచారణను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నది.

## ప్రభుత్వ పథకాలపై విశ్వాసం కల్పించే బాధ్యత కలెక్టర్లదే.. : సీఎం రేవంత్







హైదరాబాద్,జూలై16 , ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం కల్పించే బాధ్యత కలెక్టర్లదేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో మంగళవారం మంత్రులతో మంత్రులతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అన్ని శాఖల కార్యదర్శులతో కలిసి కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెలంగాణలో పది జిల్లాలుండేవని.. ఆ సమయంలో ఈ రాష్ట్రాన్ని అద్భుతంగా నడిపించారన్నారు. అప్పటితో పోలిస్తే జిల్లాల పరిధి, జనాభా సంఖ్య తగ్గిందన్నారు. అప్పటితో పోలిస్తే కలెక్టర్ల అధికారాలు, బాధ్యతల్లో తేడా ఏమీ లేదన్నారు. అప్పుడు పది మంది చేసిన పనిని ఇప్పుడు 33 మంది కలెక్టర్లు కలిసికట్టుగా ఎందుకు చేయలేరని ప్రశ్నించారు.ఎవరికివారు ఆలోచనలు, పనితీరును సమర్థతను చాటుకోవాలన్నారు. ఇది ప్రజా ప్రభుతమని.. ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలతో ప్రజలకు విశ్వాసం కల్పించే బాధ్యత మీనని కలెక్టర్లకు సీఎం మార్గదర్శనం చేశారు. కలెక్టరేట్లలో ప్రతివారం నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో సమస్యలు పరిష్కారమైతే, హైదరాబాద్‌లో ప్రజాభవన్‌కు వచ్చే అర్జీల సంఖ్య తగ్గిపోతుందని.. అదే మీ పనితీరుకు అద్దం పడుతుందన్నారు. ఆరు గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లపైనే ఉందన్నారు. ఇప్పటికే ప్రకటించిన ఆరు గ్యారంటీలను రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలనేది ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు.ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని గృహ జ్యోతి, మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ పథకాలకు అర్హులెవరికైనా ఈ పథకం వర్తించకపోతే.. తమ ఆధార్, రేషన్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ సర్వీస్ నంబర్లు సరిచేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని సీఎం గుర్తు చేశారు. అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలు పని చేసేలా చూడాలని, అవసరమైతే ప్రజావాణి జరిగే రోజున కలెక్టరేట్లలోనూ సేవాకేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఆగస్టు 15లోగా పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని సీఎం ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 64 లక్షల మంది సభ్యులున్నారని, కోటి మందిని సభ్యులుగా చేరేలా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీరిదిద్దాలనేది ప్రభుత్వ సంకల్పమని సీఎం ప్రకటించారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ భూములు, చెరువులుల, కుంటలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సూచించారు. అవసరమైతే జియో ట్యాగింగ్ లాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి ప్రభుత్వ భూములపై నిఘా ఉంచాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని నిర్ణయించారు. రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింకు పెట్టొద్దని ఆదేశించారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో వైద్య సేవలందించే ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలన్న డిమాండ్ ఉందని, అధ్యయనం చేసి అందుకు సంబందించిన ఉత్తర్వులు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం అధికారులకు సూచించారు.

## సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఆ 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోండి : కేటీఆర్




హైదరాబాద్ : సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం పార్టీ ఫిరాయింపుల అంశంలో మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఉంది. ఇదే విషయాన్ని స్పీకర్ గారికి గుర్తు చేశాం అని ఆయన తెలిపారు. అసెంబ్లీలో స్పీకర్‌ను కలిసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో చేరిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు, ఒక రాజ్యసభ సభ్యుడు పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. పార్టీ ఫిరాయిం పులకు సంబంధించిన సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులను కూడా స్పీకర్‌కు అందించాం. పార్టీ ఫిరాయిం పులకు పాల్పడిన వారి విషయంలో మూడు నెలల్లోనే చర్యలు తీసుకోవాలని 2020, జనవరిలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును స్పీకర్‌కు అందిం చాం. ఆ తీర్పును అనుసరించి మణిపూర్‌లో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్యామ్ కుమార్‌పై అక్కడి స్పీకర్ అతని శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేశారు. తెలంగాణలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల విషయంలో ఇదే పద్ధతిని అనుసరించాలని సూచించాం. లేదంటే స్పీకర్ పదవికి అగౌరవం వచ్చే పరిస్థితి ఉందని చెప్పామని కేటీఆర్ తెలిపారు.పార్టీ ఫిరాయింపులకు సంబంధించి సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ను కూడా చదివి స్పీకర్‌కు వినిపించాం. సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా చెప్పింది. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఐదేండ్ల కాలపరిమితిలో ఉండే ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపులకు పాల్పడితే.. మూడు నెలల్లోపే నిర్ణయం తీసుకోవాలి. లేదంటే మణిపూర్‌లో ఏ విధంగా అయితే సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని వారం రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశం ఇచ్చింది.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటేయండి

### ఫిరాయింపులను కట్టడి చేయాల్సిందే
### సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించండి
### స్పీకర్‌ను కలిసిన బిఆర్ఎస్ బృందం



హైదరాబాద్,జూలై 16: పార్టీ ఫిరాయింపుదారులపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, పార్టీలో ఎమ్మెల్యేల బృందం స్పీకర్‌ను కలిశారు. ఈ మేరకు స్పీకర్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..తమ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు పార్టీ మారారని తెలిపారు. స్పీకర్ ఆరు మాసాల్లోపు పార్టీ ఫిరాయింపుల ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. మణిపూర్‌లో ఓ ఎమ్మెల్యేను అలాగే డిస్ క్వాల్గి÷ చేశారని తెలిపారు. అనర్హతపై నిర్ణయాధికారం స్పీకర్‌కే ఉన్నప్పటికీ మూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని చెప్పిందని కేటీఆర్ అన్నారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుని రాహుల్ గాంధీ ఫోజులు కొడుతూ.. బయట ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. హర్యానాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే బీజేపీలో చేరితే అక్కడ ఫిరాయింపులపై కాంగ్రెస్ పోరాడుతోందని అన్నారు. గోవాలో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పార్టీ మారబోమని ప్రమాణం చేయించారన్నారు. పార్టీ ఫిరాయింపులు అనైతికమని స్పీకర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారన్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని పిటిషన్ ఇచ్చామని కేటీఆర్ తెలిపారు. స్పీకర్ ఆ పది మందిపై అనర్హత వేటు వేస్తారని నమ్మకం ఉందన్నారు. కోవర్ట్‌గా ఉన్నారని అనుమానం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఓడిపోయిన అభ్యర్థులు కార్యక్రమాలు చేస్తున్నారని.. అధికారులు వారిని స్టేజి మీద కూర్చోబెడున్నారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## త్వరలో జర్నలిస్టులకు హెల్త్ కార్డుల జారీ...

### సమస్యలు పరిష్కరిస్తున్న మీడియా అకాడమి
### -టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ




హైదరాబాద్(వరంగల్ వాణి)విలేకరులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, ట్రేడ్ యూనియన్ విది విధానాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సూచించారు. మంగళవారం నాడు యూనియన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా శాఖ మరియు కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ల నేతృత్వంలో శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బాధ్యులను జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో జర్నలిస్టుల గొంతుకగా పోరాటం చేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విలేకరుల సమస్యలపై తరచుగా సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని కోల్పోవడంతో, సరైన వైద్య సదుపాయాలు అందక పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హుడైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకరమన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేషన్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ మండల జిల్లా కేంద్రాలుగా పరిగణలోకి తీసుకుంటూ ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విధంగా యూనియన్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పుకుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయనప్పటికీ పాలాభిషేకాలు చేస్తూ లేనిపోని భ్రమలను కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘాలతో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.టి యుడబ్ల్యూజె నూతన కమిటీ కి సన్మానం టీయూడబ్ల్యూజే నూతన రాష్ట్ర కమిటీ లో గ్రేట్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జర్నలిస్టు నాయకులను ఈ సందర్భంగా మోతే వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, అయితే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, గౌస్ మొయినుద్దీన్, అనిల్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రధాన కార్యదర్శి అశోక్, హెచ్ యు జే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, మామిడాల రవీందర్ రెడ్డి, సలీం పాషా, తొట్ల పరమేష్, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి కరీం, రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన

### అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్,జూలై16 : హైదరాబాద్‌లో భారీ వర్ష సూచనలపై ప్రభుత్వం హైఅలెర్ట్ ప్రకటించింది. హైదరాబాద్‌లో ఈ సాయంత్రం నుంచి భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, డీఆర్ఎఫ్ , ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, ఇతర విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షం కురిసినప్పుడు నీళ్ళు నిల్వ ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్





వద్ద జీహెచ్ఎంసీ సిబ్బంది ఉండి నీళ్ళు వెంటనే వెళ్లేలా చర్యలు తీసుకోవాలని పొన్నం సూచించారు. తం వర్షం కారణంగా ఇబ్బంది పడిన ప్రాంతాల్లోని ప్రజలు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. వర్షం కురిసిన సమయంలో లోతట్టు ప్రాంతాల వారిని అప్రమత్తం చేయాలని పొన్నం తెలిపారు. పాత భవనాల వద్ద ఉన్నవారిని ఖాళీ చేయించాలని సూచించారు. గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. వర్షాలు కురిసినపుడు విద్యుత్ స్తంభాల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండేలా విద్యుత్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పోలీస్, జీహెచ్ఎంసీ , హెచ్ఎండీఏ వివిధ విభాగాల అధికారులు ప్రజలు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పని చేయాలని పొన్నం సూచించారు.

## ఉగ్రదాడిలో నలుగురు సైనికుల వీరమరణం

### ఉగ్రవాదుల ఏరివేతకు ఆర్మీకి పూర్తి స్వేచ్ఛ: రాజ్‌నాథ్

శ్రీనగర్,జూలై16 : జమ్మూ–కాశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు భారత ఆర్మీ సైనికులు వీరమరణం పొందిన నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రంగంలోకి దిగారు. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదీతో మాట్లాడారు. నలుగురు సైనికులు అమరులు అయిన నేపథ్యంలో ఎలాంటి చర్యలైనా తీసుకునేందుకు స్వేచ్ఛ ఇస్తున్నట్టు ఆర్మీ చీఫ్‌కు రక్షణమంత్రి చెప్పారు. ఇక ఎన్‌కౌంటర్‌కు సంబంధించి దోడాలో పరిస్థితులు, కొనసాగుతున్న ఆపరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు.కాశ్మీర్‌లోని దోడా జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున సాయుధ ఉగ్రవాదులతో భారత ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక పోలీసు బలగాలు సంయుక్తంగా ఎన్‌కౌంటర్ ఆపరేషన్ చేశారు. అయితే ఈ ఆపరేషన్‌లో ఒక అధికారితో సహా నలుగురు సైనికులు అసువులు బాశారు. పలువురికి గాయాలు అయినట్టు ఆర్మీ వర్గాలు తెలిపాయి. రాత్రి 9 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ మొదలైంది. అయితే ఉగ్రవాదులు దొంగదెబ్బ తీయడంతో నలుగురు జవాన్లు కోల్పోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. జమ్మూ ప్రాంతంలో ఇటీవల జరిగి రెండో అతిపెద్ద దాడి ఇదేనని అధికారులు చెబుతున్నారు. గతవారం కథువాలో ఐదుగురు సైనికులు మరణించారని, ఇదే అతిపెద్ద ఎన్‌కౌంటర్ అని చెప్పారు.

# సంపాదకీయం

బుధవారం 17-07-2024

## కమలానికి మరాఠ శాపం...

బిజెపి పరిస్థితి మరింత దిగజారనుందా? ఆ పార్టీ బలం క్రమేపీ తగ్గిపోతుందా? 2029 ఎన్నికల్లో కమలం పార్టీ అధికారం కోల్పోవడం ఖాయమా? కాషాయ దళానికి మిత్రులు సైతం కరువు అవుతారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. మొన్నటి ఎన్నికల్లో చావు తప్పి కన్ను లొట్టబోయిన విధంగా అధికారంలోకి రాగలిగారు. నెలరోజుల తిరగకముందే అసెంబ్లీ ఉప ఎన్నికల రూపంలో బిజెపికి గట్టి షాక్ తగిలింది. దానికి మించి కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడం కూడా.. ఆ పార్టీని కలవరపెడుతోంది. ముమ్ముందు ఇలాంటి ఓటములు తప్పవని సంకేతాలు వస్తుండడంతో ఆందోళన నెలకొంది.ప్రాంతీయ పార్టీలను చీల్చి చెండాడడంలో బిజెపి చేసిన రాజకీయం అందరికీ తెలిసిన విషయమే. సుదీర్ఘకాలం నమ్మదగిన మిత్రుడిగా ఉన్న నవీన్ పట్నాయక్ ను దారుణంగా దెబ్బతీసింది బిజెపి. 2000 నుంచి 2024 వరకు బిజెపిని చాలా గౌరవించారు. బిజెపి నాయకత్వానికి ఎదురెల్లిన దాఖలాలు కూడా లేవు. బిజెపి ప్రతిపక్షంలో ఉన్నా, అధికార పక్షంలో ఉన్నా.. కష్టంలో ఉన్నప్పుడు మాత్రం అండగా నిలిచారు. కానీ అదే నవీన్అనారోగ్యానికి గురయ్యారని.. ఆయనకు పాలన చేతకాదని చెప్పుకొచ్చారు. శ్రీ జగన్నాథుడి రత్న భాండాగారం తెరవలేని అసమర్థుడని ముద్రవేశారు. దేశంలోనే ఒక ఔన్నత్యమైన ముఖ్యమంత్రిని పదవి నుంచి దూరం చేశారు.భారతీయ జనతా పార్టీ చేసిన రాజకీయం పుణ్యమా అని మహారాష్ట్రలో రెండు శివసేన పార్టీలు, రెండు ఎన్సీపీలు పుట్టుకొచ్చాయి. ఆ రెండు పార్టీలను చీల్చి.. వాటి డూప్లికేట్స్ కు అసలైన హోదా కల్పించారు. అసలైన పార్టీలు అంత వేగంగా నిర్వీర్యం అవుతాయి అన్న విషయాన్ని గ్రహించలేకపోయారు. సాధారణంగా ప్రాంతీయ పార్టీలు ఒక వ్యక్తి, కుటుంబం మీద ఆధారపడి ఉంటాయి. వేరే వారికి ఆ పార్టీని కట్టబెట్టినంత మాత్రాన ప్రజలు మారిపోరు. ఇప్పుడు మహారాష్ట్రలో కనిపిస్తుంది అదే. బిజెపి పట్ల మొన్నటి వరకు సానుకూలత ఉన్నా.. తమ రాష్ట్రంలో రాజకీయంగా వ్యవహరించిన తీరుప్రజలు గ్రహించారు. వచ్చే నాలుగు నెలల్లో జరిగే ఎన్నికల్లో తమ శక్తి యుక్తులను చూపించనున్నారు. మహారాష్ట్రలో బిజెపి చేసిన రాజకీయం కారణంగా అక్కడ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఉద్ధవ్ నేతృత్వంలోని అసలైన శివసేన, శరద్ పవర్ నేతృత్వంలోని అసలైన ఎన్సిపి మళ్లీ పట్టు నిరూపించుకున్నాయి.మహారాష్ట్రలో విపక్షాల ఐక్యతకు బిజెపి చర్యలే కారణం. వచ్చే ఎన్నికల్లో ప్రణాళికాబద్ధంగా పోటీకి కాంగ్రెస్, శివసేన, ఎన్సిపి ఇప్పటికే చర్చలు ప్రారంభించాయి. షిండే ప్రభుత్వం పై ప్రజల్లో సానుకూలత లేదని పార్లమెంట్ ఎన్నికలు నిరూపించాయి. అందుకే కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు ప్రారంభించింది. సానుకూలంగా సర్వేలు సైతం వస్తున్నాయి. కేవలం బిజెపి కుటిల రాజకీయాల కారణంగా దారుణ దెబ్బ తగలడం ఖాయం. ఈ ఏడాది చివర్లో జరగనున్న మహారాష్ట్ర ఎన్నికలతో దేశంలో బిజెపి పతనం ప్రారంభం అవుతుందని విశ్లేషణలు సైతం ప్రారంభమయ్యాయి. అందుకే ఇప్పుడు మోదీజాగ్రత్తగా నడుచుకుంటున్నారు.మిత్రులతో సఖ్యతగా గడుపుతున్నారు. అయితే మూడోసారి అధికారంలోకి రావడంతో వ్యతిరేకత సాధారణమని.. దానిని అధిగమించగలమని బిజెపి చెబుతోంది.బిజెపికి ఇప్పుడున్న మిత్రులు కూడా ఎన్ని రోజులు ఉంటారో తెలియదు. ముఖ్యంగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తరచు కూటమిలను మార్చుతుంటారు. ఆయనకు ప్రధానమంత్రి పదవి చేయాలని బలంగా ఉంది. అది వీలు కాకపోవడం వల్లే ఇండియా కూటమి నుంచి ఎన్డీఏలోకి వచ్చారు. బీహార్అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతే ఆయన తప్పకుండా బిజెపికి ఎదురు తిరుగుతారు. ఏపీ సీఎం చంద్రబాబు సైతం బిజెపిని నమ్మడం లేదు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగానే ఆయన ఎన్డీఏతో సఖ్యతగా ఉన్నారు. తనను నమ్మిన ప్రాంతీయ పార్టీలను బిజెపి ఏ స్థాయిలో మోసం చేసిందో అందరికీ తెలిసిన విషయమే. అందుకే ప్రస్తుతం మిత్రులు సైతం అంటీ ముట్టనట్టుగా మాత్రమే ఉన్నారు. మహారాష్ట్రలోప్రతికూల ఫలితాలు వచ్చిన మరుక్షణం నుంచి బిజెపి గ్రాఫ్ గణనీయంగా తగ్గుముఖం పట్టడం ఖాయం.కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటే.. గత పదేళ్లలో బిజెపి బాధిత పార్టీలన్నీ హస్తం గూటికి చేరడం ఖాయం. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీఅధికారానికి దగ్గరగా వస్తే.. బిజెపి పతనం ప్రారంభం కావడం ఖాయం. అయితే ఇప్పటివరకు ఉత్తరాధి రాష్ట్రాలనే బిజెపి నమ్ముకుంది.ఇప్పుడు అదే రాష్ట్రాల్లో బిజెపికి ప్రతికూల ఫలితాలు వస్తున్నాయి. చివరకు బిజెపి పాలిత రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో సైతం ప్రతికూల ఫలితాలు రావడం ఆందోళన కలిగిస్తోంది.ప్రస్తుతం జాతీయ స్థాయిలో బీజేపీకి మిత్రులు చాలా తక్కువ.బిజెపికి నమ్ముకున్న చాలా పార్టీలు మూల్యం చెల్లించుకున్నాయి. మహారాష్ట్రలో శివసేన, ఒడిస్సాలో నవీన్ పట్నాయక్ ఇదే మాదిరిగా మూల్యం చెల్లించుకున్నారు. నమ్మదగిన మిత్రులుగా ఉన్నటువంటి పార్టీలనే విభజించింది బీజేపీ.

# టీడీపీకి పూర్వ వైభవం..?

హైదరాబాద్, జూలై 16 తెలంగాణలో బలపడేందుకు తెలుగుదేశం పార్టీ పక్కా వ్యూహంతో ముందుకు పోతోందా?? గతంలో పార్టీని వీడిన సీనియర్లను మళ్లీ సొంతగూటికి రావాలని ఆహ్వానిస్తుందా? ఇప్పటికే మాజీ మంత్రి మల్లారెడ్డితో టచ్‌లో ఉన్న టీడీపీ అధిష్టానం.. మరో సీనియర్ నేతతోనూ టచ్‌లోకి వెళ్లిందా? టీడీపీ అధిష్టానమే చొరవ చూపుతోందా? లేక మాజీ నేతలే తెలంగాణలో టీడీపీ ద్వారా పూర్వ వైభవం కోసం ప్లాన్ చేస్తున్నారా?ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన తర్వాత తెలంగాణలో తెలుగుదేశం బలోపేతానికి అడుగులు పడుతున్నాయి. తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం తేవాలని చంద్రబాబు కసరత్తు చేస్తున్న సమయంలోనే.. పలువురు నేతలు టీడీపీలోకి వస్తామంటూ వర్తమానం పంపుతుండటం చర్చనీయాంశమవుతోంది. ముఖ్యంగా ఒకరిద్దరు బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు తెలుగుదేశంలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే మాజీ మంత్రి మల్లారెడ్డి టీడీపీలోకి వెళతారనే ఊహాగానాలు వినిపిస్తుండగా, ఇప్పుడు మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు కూడా టీడీపీలో చేరేందుకు సంప్రదింపులు జరుపుతున్నట్లు చెబుతున్నారు.ఖమ్మం జిల్లాకు చెందిన నామా నాగేశ్వరరావు గతంలో టీడీపీ నుంచే బీఆర్‌ఎస్‌లోకి వచ్చారు. ఇప్పుడు రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారం కోల్పోవడం? ఏపీలో చంద్రబాబు సర్కార్ తిరుగులేని విజయం సాధించడంతో మళ్లీ సొంతగూటికి వెళ్లాలని నామా ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.పారిశ్రామిక వేత్తగా రాజకీయాల్లో సౌమ్యుడిగా గుర్తింపు తెచ్చుకున్న నామా నాగేశ్వరరావుకు ఖమ్మం జిల్లాలో గట్టి పట్టుంది. టీడీపీకి కూడా ఆ జిల్లాలో క్యాడర్ ఎక్కువగా ఉండటం, ఖమ్మంలో బీఆర్‌ఎస్ పెద్దగా బలం లేకపోవడంతో నామా మళ్లీ టీడీపీలో చేరాలని అనుచరులు ఒత్తిడి చేస్తున్నారని అంటున్నారు.అటు సీఎం చంద్రబాబుతోనూ నామా నాగేశ్వరరావుకు సత్సంబంధాలు ఉండటం కూడా కలిసివస్తుందంటున్నారు. ఆర్థిక బలం ఉన్న నామా, మల్లారెడ్డి వంటివారు పార్టీలోకి తిరిగి వస్తే? రాష్ట్రంలో నిలదొక్కుకోవచ్చని టీడీపీ కూడా ఆశిస్తోందని చెబుతున్నారు. మరోవైపు గత నెలలో హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో జరిగిన ఓ కార్యక్రమంలో నామా నాగేశ్వరరావు పాల్గొనడం ఈ ప్రచారానికి ఊతమిస్తోంది.టీడీపీలో ఉండగా చంద్రబాబుకు అత్యంత సన్నిహితంగా మెలిగిన నామా.. రాష్ట్ర విభజన తర్వాత గత్యంతరం లేని పరిస్థితుల్లోనే బీఆర్‌ఎస్‌లోకి వెళ్లాల్సివచ్చిందని ఆయన అనుచరులు చెబుతున్నారు. టీడీపీని వీడిన ఏనాడు చంద్రబాబును గాని, టీడీపీని గాని నామా విమర్శించలేదని? ఖమ్మంలో టీడీపీ క్యాడర్‌ను సైతం విస్మరించలేదని గుర్తు చేస్తున్నారు నామా అనుచరులు. స్వతహాగా వ్యాపార వేత్త అయిన నామా? బీఆర్‌ఎస్‌లో ఉండగా, టీడీపీ క్యాడర్‌కు సహకరించేవారు. దీంతో ఆయన రాకను ఖమ్మం టీడీపీ కూడా స్వాగతిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.మరోవైపు నామాను కాంగ్రెస్‌లో చేరాల్సిందిగా ఆ పార్టీ కూడా ఆహ్వానిస్తోంది. ఐతే ఇప్పటికే ఖమ్మం జిల్లాలో చాలా మంది సీనియర్ నేతలు ఉండటం వల్ల? తాను ఆ పార్టీలో చేరినా పెద్దగా గుర్తింపు ఉండదని భావిస్తున్నారట నామా నాగేశ్వరరావు. టీడీపీలో చేరి? ఏపీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై? తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడం ద్వారా వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో కీలకంగా వ్యవహరించొచ్చని ఆశిస్తున్నారట నామా నాగేశ్వరరావు. మొత్తానికి మల్లారెడ్డి తర్వాత నామా నాగేశ్వరరావు కూడా టీడీపీ వైపు చూస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం తెలంగాణలో హాట్‌టాపిక్‌గా మారింది.

# అన్నదాతలకు అండగా రైతు రుణమాఫీ పథకం

### సిఎం రేవంత్ రెడ్డి ట్వీట్..

### విధివిధానాలపై విపక్షాల అభ్యంతరం

హైదరాబాద్,జూలై16:అన్నదాతలకు అండగా నిలిచేది రైతు రుణమాఫీ పథకం అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.ఈ మేరకు రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.ప్రజాప్రభుత్వ నిర్ణయాల్లో రైతుసంక్షేం ఉంటుందన్నారు. ఎంతకష్టమైనా.. ఏక కాలంలో రైతు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ దేనన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి పంద్రాగస్టులోపు రూ. 2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామన్నారు. 2 లక్షల రైతు రుణమాఫీపై జూలై 15న తెలంగాణ ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ.2 లక్షలలోపు పంట రుణాల మాఫీకి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవాలని రాష్ట్ర? సర్కారు నిర్ణయించింది. అర్హుల గుర్తింపునకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటామని క్లారిటీ ఇచ్చింది. ఆగస్టు 15లోగా పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ సర్కారు.. ఇందుకు సంబంధించిన గైడ్‌లైన్స్‌ను అధికారికంగా విడుదల చేసింది. దీని ప్రకారం.. ఒక కుటుంబానికి గరిష్టంగా రూ.2లక్షల దాకా క్రాప్‌లోన్లు మాఫీ చేస్తారు. ముందుగా చెప్పినట్టు 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 మధ్య రైతులు తీసుకున్న స్వల్పకాలిక పంట రుణాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటారు. తాజా మార్గదర్శకాల ప్రకారం.. రాష్ట్రంలో ఉన్న రైతుల్లో అర్హులను ఎంపిక చేసే పక్రియ త్వరలోనే ప్రారంభిస్తారు. ముందుగా షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులకు గైడ్‌లైన్స్ చేరవేసి, ఆ ప్రకారం అర్హుల జాబితాలు సేకరిస్తారు. రూ.2 లక్షలకు మించి క్రాప్‌లోన్లు (అసలు, వడ్డీతో కలిపి) ఉన్న కుటుంబాలు ముందుగా బ్యాంకులకు బ్యాలెన్స్ అమౌంట్ కట్టాలి. ఆ తర్వాత మిగిలిన రూ.2 లక్షలను సర్కారు చెల్లిస్తుంది. అయితే తెలంగాణలో రుణ మాఫీపై రాజకీయ రణరంగం సృష్టిస్తోంది. రుణమాఫీకి రేషన్ కార్డును ప్రాతిపధికగా చేసుకోవడంపై విపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నమ్మకద్రోహంగా ఆరోపిస్తున్నాయి. భేషరతుగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. లబ్దిదారుల సంఖ్యను తగ్గించుకునేందుకే ప్గవర్నమెంట్ ప్రయత్నిస్తుంది తప్ప ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన లేదని మండిపడుతున్నాయి. రైతులందరికీ మాఫీ చేయాల్సిన ప్రభుత్వం వడపోతకు ఎక్కువ ప్రధాన్యాత ఇచ్చిందన్నారు మాజీ మంత్రి హరీష్‌రావు. 2018 డిసెంబర్12 కంటే ముందు ఉన్న వారి రుణాలు ఎందుకు మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. రైతులకు రుణభారం తగ్గిస్తుందని అనుకుంటే... ప్రభుత్వం తన భారాన్ని దించుకునే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. రేషన్ కార్డు, ప్రామాణికం అంటేనే లక్షల మంది రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్టు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్గ÷తులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో స్పష్టమైన హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాయమాటలతో మభ్యపెడుతోందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు . రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల రూపాయలు రుణాలు తీసుకున్న వారి జాబితాను వెంటనే రిలీజ్ చేయాలని మార్గదర్శకాలను కూడా సవరించాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేని వాళ్లు, పింక్ కార్డు ఉన్న వారి పరిస్థితి ఏంటని నిలదీశారు. లాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేసింది బీజేపీ. ఆ పార్టీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... అందరికీ రుణమాఫీ ఇవ్వలేక ప్రభుత్వం కొత్త కథలు చెబుతోందని మండిపడ్డారు. ఎన్నికల టైంలో హామీ ఇచ్చినప్పుడు ఇలాంటి షరతులు గురించి ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని ప్రభుత్వం ఇప్పుడు అదే రేషన్ కార్డును ప్రామాణికంగా ఎలా తీసుకుటుందని నిలదీశారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతుందని రాజకీయ, ఆర్థిక రంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. పీఎం కిసాన్ డేటాకు జోడిస్తే చాలా మంది నష్టపోతారని చెబుతున్నారు. రేషన్ కార్డుతో ముడిపెట్టడమే కాకుండా స్వల్ప కాలిక పంట రుణాలకే మాఫీ వర్తిస్తుందని చెప్పడం కూడా ప్రభుత్వానికి ఎదురు దెబ్బే అంటున్నారు. ఇప్పటికే నిరుద్యోగ యువత నిరసనలు చేస్తున్నారని ఇప్పుడు రైతులు కూడా రోడ్లపైకి వచ్చే అవకాశం ఉందంటున్నారు.

# అమెరికా ఎన్నికల్లో తెలుగు అడుగులు

వాషింగ్టన్, జూలై 16 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అంచనాలన్నీ నిజమైతే ఓ తెలుగింటి అమ్మాయి.. ఆ దేశ రెండో మహిళగా నిలుస్తారు. రిపబ్లికన్ పార్టీ తరఫున అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఎంపికైన జె.డి.వాన్స్ భార్య, ఉషా చిలుకూరి వాన్స్ తెలుగు మూలాలున్న మహిళ. రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, వాన్స్ పేరు ప్రకటించగానే.. ఆయన భార్య ఉష గురించి కూడా ఎక్కువగా చర్చిస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఇప్పుడు కొత్తగా వినిపిస్తున్న పేరు ఉషా చిలుకూరి వాన్స్. పేరు చూస్తే తెలుగు మూలాలున్నమహిళగా అర్థమవుతోంది. అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న డోనాల్డ్ ట్రంప్ తన డిప్యూటీగా 39 ఏళ్ల జేడీ వాన్స్ పేరును సోమవారం అనౌన్స్ చేశారు. రిపబ్లికన్ పార్టీ తరుపున డోనాల్డ్ ట్రంప్ అధికారిక అభ్యర్థిగా పోటీ పడుతున్నారు. మిల్వాకీలో జరిగిన పార్టీ కన్వెన్షన్‌లో ఆయన వాన్స్ పేరును స్వయంగా అనౌన్స్ చేశారు. తనపై హత్యాయత్నం తర్వాత ట్రంప్ పాల్గొన్న మొదటి కార్యక్రమం ఇదే. వాన్స్ పేరును అనౌన్స్ చేసినప్పుడు ఉషా అక్కడే ఉన్నారు. డోనాల్డ్ ట్రంప్ జె.డి.వాన్స్ పేరు ప్రకటించిన తర్వాత ఆడిటోరియం అంతా మార్మోగిపోయింది. ఓహియోకు ప్రాతినిధ్యం వహిస్తున్న వాన్స్ పెద్దగా రాజకీయ అనుభవం ఉన్నవారు కాదు. తొలిసారి ఆయన సెనేటర్ అయ్యారు. పైగా ట్రంప్ ఆంతరంగిక బృందంలోని వాడు కూడా కాదు. కానీ వయసులో పెద్ద అయిన ట్రంప్ తన టీమ్‌కు యంగ్ లుక్ ఇవ్వడం కోసం 39 ఏళ్ల వాన్‌ను ఎంపిక చేశారు. అయితే వాన్ పేరు బయటకు వచ్చాక ఆయనతో పాటే ఆయన భార్య ఉషా చిలుకూరి వాన్స్ పేరు కూడా ఎక్కువ చర్చలోకి వచ్చింది. ప్రఖ్యాత పత్రికతో పాటు అన్ని చానెల్స్ వంటివన్నీ ఆమె గురించి చర్చించడం మొదలుపెట్టాయి. జెడి వాన్ రాజకీయ గమనానికి ఆమే ముఖ్య కారణం. అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థి ఇప్పుడు తెలుగింటి అల్లుడు. రిపబ్లికన్ పార్టీకి ఉన్న గెలుపు అవకాశాల దృష్ట్యా ఆయనే ఉపాధ్యక్షుడు అయ్యే అవకాశం ఉంది. అలా అయితే సెకండ్ లేడీగా నిలుస్తారు. ఇప్పుడు అమెరికాలోనే కాదు.. మన ఆంధ్రా, తెలంగాణలో కూడా ఇదే ఎక్కువగా నడుస్తోంది. అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థి ప్రకటన తర్వాత ఆమె గురించి తెలుసుకునేందుకు గూగుల్‌ను, తెగ వెతికేస్తున్నారు. ఉషా చిలుకూరి తెలుగు మూలాలున్న అమెరికన్. ఆమె తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ నుంచి కాలిఫోర్నియా వెళ్లి వెళ్లి స్థిరపడ్డారు. ఆ రాష్ట్రంలోని శాన్‌డియాగోలోనే ఉష పుట్టి పెరిగారు. ప్రఖ్యాత యేలా యూనివర్శిటీ 2010-13 వరకూ చదివి న్యాయ శాస్త్ర పట్టా పుచ్చుకున్నారు. అక్కడే ఆమెకు జెడి వాన్స్ పరిచయం. 2014లో వారిద్దరి వివాహం జరిగింది.2015లో ఉష... లా ఫర్మ్‌లో అసోసియేట్‌గా ఉద్యోగం ప్రారంభించారు. ఆ తర్వాత 2018లో కేంబ్రిడ్జ్ నుంచిఎంఫిల్ చేసిన ఆమె సుప్రీంకోర్టులో లా క్లర్క్‌గా పనిచేశారు. అత్యున్నత న్యాయస్థానంలో ఇది ముఖ్యమైన పొజిషన్. ఉన్నత విద్య, టెక్నాలజీ, స్థానిక ప్రభుత్వాలకు సంబంధించిన వ్యాజ్యాల్లో ఆమెకి మంచి పేరు ఉంది. సుప్రీంకోర్టులో పనిచేసిన తర్వాత మళ్లీ బయటకు వచ్చి పాత కంపెనీలోనే ఉద్యోగం చేస్తూ వచ్చిన ఆమె... తన భర్త పేరు అనౌన్స్ చేసిన తర్వాత రాజీనామా చేశారు. భర్తతో వైవాహిక బంధం పంచుకోవడం మాత్రమే కాదు.. ఆయన్ను రాజకీయాల వైపు నడిపించడంలోనూ ఉషదే ముఖ్య పాత్ర. యేల్స్‌లో ఉన్నప్పటి నుంచే అనేక సామాజిక అంశాలపై వీళ్లిద్దరూ పరిశోధనలు చేసేవారు. అతన్ని రాజకీయాల వైపు ఓ విధంగా ఆమెనే ప్రోత్సహించారు. ఈ విషయాన్ని జెడీ వాన్స్ పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. తనని ఎప్పుడూ అంటూ అందరికీ పరిచయం చేస్తుంటారు. అంటే తనని నడిపించిన స్ఫూర్తి ఆమె అని ఆయన పలు సందర్భాల్లో చెప్పారు. తన జీవిత అనుభవాలతో ఆయన అనే బుక్ కూడా రాశారు. ఆ తర్వాత మూవీగా కూడా వచ్చింది. 2016లో వాన్స్ మొదటి సారి సెనేటర్‌గా పోటీ చేసినప్పుడు ఆమె తన భర్త వెంట పొలిటికల్ ర్యాలీల్లో తిరిగారు. వాన్స్ కాథలిక్ క్రిష్టియన్. వీరిద్దరి వివాహం హిందూ సాంప్రదాయ పద్ధతిలో జరిగిందని సమాచారం. ఉష కుటుంబం గురించి ఇంకా పూర్తి వివరాలు తెలియడం లేదు. ఆమె తెలుగు మూలాలున్న వ్యక్తి అని తెలుస్తున్నా పూర్తి వివరాలు ఎక్కడ అని తెలుసుకునేందుకు ఏబీపీ దేశం ప్రయత్నించింది.

# రాజ్ తరుణ్ కు పోలీసులు నోటీసులు

### 18న హాజరుకావాలని సూచనః



హైదరాబాద్, జూలై 16(న్యూస్ పల్స్)గతవారం రోజులుగా రాజ్ తరుణ్-లావణ్య కేసు రోజుకో మలుపు తిరుగుతుంది. అతడి ప్రియురాలు లావణ్య అందించని ఆధారాల మేరకు పోలీసులు రాజ్ తరుణ్‌తో పాటు హీరోయిన్ మాల్వీ మల్హోత్రాలపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఏ1 నిందితుడిగా రాజ్ తరుణ్, ఏ2గా మాల్వీ మల్హోత్రాను చేర్చుతూ నార్సింగ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తాజాగా ఈ కేసులో రాజ్ తరుణ్‌కు నార్సింగ్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో విషయమై విచారణకు హాజరు కావాల్సిందిగా ఆదేశిస్తూ ఃఔూ 45 కింద పోలీసులు నోటీసులు ఇచ్చారు.ప్రస్తుతం రాజ్ తరుణ్ ఎక్కడ ఉన్నాడనేది తెలియని పరిస్థితులు. లావణ్య ఫిర్యాదు అనంతరం కనిపించిన రాజ్ తరుణ్ ఆ తర్వాత మళ్లీ మీడియా ముందుకు రాలేదు. ప్రస్తుతం అతడు ఎక్కడ ఉన్నాడో తెలియని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో ఎక్కడ ఉన్నా జూలై 18 లోపల పోలీసుల ఎదుట హాజరు అవ్వాలని ఆదేశిస్తూ పోలీసులు నోటీసులు అందజేశారు. ఈ మేరకు నార్సింగ్ పోలీసులు ఃఔూ 45 కింద రాస్తారోకో నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ వార్త ఇండస్ట్రీలో హాట్‌టాపిక్‌గా నిలిచింది. కాగా రాజ్ తరుణ్ హీరోయిన్ మాల్వీ మల్హోత్రాతో ఎఫైర్ పెట్టుకుని తనని దూరం పెడుతున్నాడంటూ జూలై 5న కోకాపేటకు చెందిన లావణ్య నార్సింగ్ పోలీసులను ఆశ్రయించింది.తామిద్దరం పదకొండేళ్లుగా రిలేషన్‌లో ఉన్నామని, పెళ్లి కూడా చేసుకున్నామని తన ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాదు రాజ్ తరుణ్ తనకు అబార్షన్ కూడా చేయించాడంటూ ఆరోపించింది. హీరోయిన్ మాల్వీ మోజులో పడి తనకు దూరంగా ఉంటున్నాడని, డ్రగ్ కేసులో కూడా తనని ఇరికించాడంటూ ఆరోపణలు చేసింది. రాజ్‌ని వదిలిపెట్టమని హీరోయిన్ మాల్వీ, ఆమె సోదరుడు తనని బెదిరించారని తన ఫిర్యాదు పెర్కొంది. ఇక మాల్వీ ఆరోపణలపై వెంటనే స్పందించిన రాజ్ తరుణ్ ఆమెకు మస్తాన్ సాయి అనే వ్యక్తితో ఎఫైర్ ఉందని సంచలన ఆరోపణలు చేశాడు. అంతేకాదు అతడితో ఆమె సహజీవనం కూడా చేస్తుందని చెప్పాడు. అయితే లావణ్యతో రిలేషన్‌లో ఉన్న మాట నిజమేనని, కానీ ఆమె అలవాట్లు చూసి ఆమెకు దూరంగా ఉంటున్నానని చెప్పాడు. ఇక రాజ్ తరుణ్ కామెంట్స్‌తో ఈ కేసులో ఆధారాలు చూపించాలని నార్సింగ్ పోలీసులు లావణ్యకు తిరిగి నోటీసులు ఇచ్చారు. ఇటీవల లావణ్య పోలీసులు 170 ఫోటోలు, వీడియోలతో పాటు పలు కీలక ఆధారాలను అందించింది. అంతేకాదు ఫ్రెష్‌గా ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసింది. ఇక అందించిన ఆధారాల మేరకు పోలీసులు రాజ్ తరుణ్‌పై కేసు, హీరోయిన్ మాల్వీ మల్హోత్రా, ఆమె సోదరుడుపై కేసు నమోదు చేశారు. అయితే ప్రియురాలు ఆరోపణలతో మీడియా ముందుకు వచ్చిన రాజ్ తరుణ్ ఆ తర్వాత ఎక్కడ కనిపించడం లేదు. అంతేకాదు ఆమె ఆరోపణలపై కూడా స్పందించడం లేదు. ఈ నేపథ్యంలో పోలీసులు రాజ్ తరుణ్‌ని విచారణక రావాల్సిందిగా ఆదేశిస్తూ నోటీసులు ఇచ్చారు.

# రైతులు రోడ్లపైకి వస్తారు...

హైదరాబాద్, జూలై 16 (న్యూస్ పల్స్) తెలంగాణలో రుణ మాఫీపై రాజకీయ రణరంగం సృష్టిస్తోంది. రుణమాఫీకి రేషన్ కార్డును ప్రాతిపధికగా చేసుకోవడంపై విపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నమ్మకద్రోహంగా ఆరోపిస్తున్నాయి. భేషరతుగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. లబ్ధిదారుల సంఖ్యను తగ్గించుకునేందుకే ప్గవర్నమెంట్ ప్రయత్నిస్తుంది తప్ప ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన లేదని మండిపడుతున్నాయి. రైతులందరికీ మాఫీ చేయాల్సిన ప్రభుత్వం వడపోతకు ఎక్కువ ప్రధాన్యాత ఇచ్చిందన్నారు మాజీ మంత్రి హరీష్‌రావు. 2018 డిసెంబర్12 కంటే ముందు ఉన్న వారి రుణాలు ఎందుకు మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. రైతులకు రుణభారం తగ్గిస్తుందని అనుకుంటే... ప్రభుత్వం తన భారాన్ని దించుకునే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. రేషన్ కార్డు, ప్రామాణికం అంటేనే లక్షల మంది రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్టు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో స్పష్టమైన హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాయమాటలతో మభ్యపెడుతోందన్నారు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి. రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల రూపాయలు రుణాలు తీసుకున్న వారి జాబితాను వెంటనే రిలీజ్ చేయాలని మార్గదర్శకాలను కూడా సవరించాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేని వాళ్లు, పింక్ కార్డు ఉన్న వారి పరిస్థితి ఏంటని నిలదీశారు.ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేసింది బీజేపీ. ఆ పార్టీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... అందరికీ రుణమాఫీ ఇవ్వలేక ప్రభుత్వం కొత్త కథలు చెబుతోందని మండిపడ్డారు. ఎన్నికల టైంలో హామీ ఇచ్చినప్పుడు ఇలాంటి షరతులు గురించి ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని ప్రభుత్వం ఇప్పుడు అదే రేషన్ కార్డును ప్రామాణికంగా ఎలా తీసుకుటుందని నిలదీశారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతుందని రాజకీయ, ఆర్థిక రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పీఎం కిసాన్ డేటాకు జోడిస్తే చాలా మంది నష్టపోతారని చెబుతున్నారు. రేషన్ కార్డుతో ముడిపెట్టడమే కాకుండా స్వల్ప కాలిక పంట రుణాలకే మాఫీ వర్తిస్తుందని చెప్పడం కూడా ప్రభుత్వానికి ఎదురు దెబ్బే అంటున్నారు. ఇప్పటికే నిరుద్యోగ యువత నిరసనలు చేస్తున్నారని ఇప్పుడు రైతులు కూడా రోడ్లపైకి వచ్చే అవకాశం ఉందంటున్నారు.

# నగరంలో డెంగ్యూ..గున్యా వ్యాప్తి


### అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక



హైదరాబాద్,జూలై16: నగర ప్రజల్లో డెంగ్యూ గుబులు రేపుతోంది. ఈ జ్వరాలే చికున్‌గున్యాకు దారి తీస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ట్రాపికల్ ఫీవర్ ప్యానెల్ పరీక్షల్లో ఇది నిర్ధారణ అయ్యిందని అంటున్నారు. ఇటీవల అధికంగా జ్వరం, కీళ్లనొప్పులు ఉన్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, వారిలో పలువురికి చికున్‌గున్యా ఉన్నట్లు తేలింది. దీంతో పలువురు కీళ్ల నొప్పుడు, కండరాల నొప్పులతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఏడిస్ ఈజిప్టి దోమ రెండు రకాల వ్యాధులకు కారణమమవుతోంది. ఈ దోమ కాటుతో డెంగ్యూ జ్వరం వస్తుందని అందరికీ తెలిసిందే. అయితే, ఈ వ్యాధి లక్షణాలు ముదిరి చికున్ ÷-గున్యాగా మారుతోంది. అకస్మాత్తుగా జ్వరం రావడం, తలనొప్పి, కళ్ల కింద వాపు, చర్మంపై రాషెస్ ఏర్పడటం డెంగ్యూ ఫివర్ లక్షణాలు. విపరీతమైన జ్వరం, కడుపునొప్పి, తరచూ వాంతులు రావడం, ముక్కు నుంచి రక్తం కారడం, తీవ్రమైన అలసట,ప్లేట్‌లెట్స్ కౌంట్ తగ్గడం వంటివి చికున్‌గున్యా లక్షణాలు.అయితే, డెంగ్యూ సోకిన చాలా మందిలో ఆ వ్యాధిని ఎదుర్కొనేందుకు అవసరమైన రోగనిరోధక శక్తిని పెంపొందించే యాంటీబాడీలు ఉంటాయని నల్లకుంటలోని ఫీవర్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. కానీ, చికున్ గున్యా వైరస్ ను ఎదుర్కొనేంతగా శరీరంలో యాంటీబాడీలు ఉండవని అంటున్నారు. అటువంటి వారు ఏడిస్ ఈజిప్టి దోమ కాటుతో చికున్ గున్యాకు గురయ్యే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. జ్వరంతో పలువురికి డెంగ్యూ పరీక్షలో నెగెటివ్ గా వస్తున్నప్పటికీ.. ఇతర లక్షణాలు ఉన్నట్లైతే చికున్‌గున్యాగా నిర్ధారించి చికిత్సలు అందిస్తున్నట్లు వివరించారు. నగరంలో గత పక్షం రోజులుగా ప్రతిరోజూ 3 నుంచి -4 చికున్ గున్యా కేసులు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. చికున్‌గున్యా సోకిన వారికి భవిష్యత్తులో దీర్ఘకాలిక ఆర్థ రైటిస్ వచ్చే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో కాలనీలు, బస్తీల్లో దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్‌చర్యలను జీహెచ్‌ఎంసీ ముమ్మరం చేయాలని, ప్రజలు సైతం పరిసరాల్లో నీరు నిల్వకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు. ఆలస్యం చేయకుండా దోమల నివారణకు పూనుకోవాల్సి ఉంది. అలాగే డెంగ్యూ, చికెన్ గున్యాలకు చికిత్స తీసుకోవాలి.

# నేడు తొలి ఏకాదశి

### ఉపవాస దీక్షకు మంచిది



యాదగిరిగుట్ట,జూలై16(: తొలి ఏకాదశి పండుగకు చాలా ప్రాధాన్యత ఉంది. ఈరోజు స్వామి వారిని పూజిస్తే కోరుకున్న కోరికలు నెరవేరుతాయని పురాణోక్తి. ముఖ్యంగా ఈ ఏకాదశిని దేవశయని ఏకాదశి అని కూడా పిలుస్తారు. ఆషాఢ మాసంలోని శుక్ల పక్షంలోని 11వ రోజున తొలి ఏకాదశిని జరుపుకుంటారు. ఈరోజు విష్ణువును పూజించడం ఆనవాయితీగా వస్తోంది. హిందూ గ్రంథాల ప్రకారం విష్ణుమూర్తి క్షీర సాగరంలో విశ్రాంతి తీసుకోవడానికి వెళ్లే నాలుగు నెలల కాలాన్ని చాతుర్మాసం అంటారు. ఈ సమయంలో ఎలాంటి శుభకార్యాలు చేయరు.దృక్ పంచాంగం ప్రకారం దేవశయని ఏకాదశి వ్రతాన్ని ఈ ఏడాది జులై 17 బుధవారం రోజు ఆచరిస్తారు. దేవశయని ఏకాదశి రోజున మనం కొన్ని పనులు చేయకూడదని అంటారు. ఏకాదశి రోజున భక్తులు ఉపవాసం పాటించాలి. విష్ణువుకు ప్రార్థనలు చేయాలి. ఇలా చేయడం వల్ల మీకు విష్ణుమూర్తి అనుగ్రహమే కాకుండా లక్ష్మీదేవి అనుగ్రహం కూడా లభిస్తుంది. విష్ణుమూర్తికి ఇష్టమైన వాటిల్లో తులసీ ఆకులు ఒకటి. తులసీ దళం సమర్పించకుండా విష్ణుపూజ అసంపూర్ణం అని నమ్ముతారు. కాబట్టి శ్రీమహా విష్ణు దర్శనానికి వెళ్లినా, పూజ చేసిన కచ్చితంగా తులసీ ఆకులు వాడాల్సిందే. తొలి ఏకాదశి రోజు ఆహారం అస్సలే తీసుకోవద్దు. అంటే బియ్యంతో తయారు చేసిన ఎలాంటి పదార్థాన్ని తినకూడదని పండితులు చెబుతున్నారు. ఉపవాసం ఉండలేని వారు పాలు, పండ్లు తీసుకోవచ్చని పురాణాలు చెబుతున్నాయి. మాంసం, ఉల్లి, వెల్లుల్లి వంటి వాటిని ముట్టుకోకూడదు. ఎందుకంటే ఈ విషయాలు మనసులో ప్రతికూల ఆలోచనలకు దారి తీస్తాయి. తొలి ఏకాదశి రోజు ఉపవాసం ఉన్నా లేకున్నా, పూజ చేసినా చేయక పోయినా... దానం మాత్రం చేయాల్సిందే. బియ్యం, బట్టలు, డబ్బులు, నీళ్లు ఇలా ఏదైనా దానం చేయవచ్చు. ఎందుకంటే దేవశయని ఏకాదశి రోజున ఇలాంటి పనులు చేస్తే గొప్ప పుణ్యఫలం లభిస్తుందని నమ్ముతారు. తొలి ఏకాదశి వ్రతం రోజున ఓ వ్యక్తి బ్రహ్మచర్యం పాటించాలి. భక్తులు తమ శరీరం, మనస్సుపై నియంత్రణ ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఈరోజును మీరు విష్ణు మంత్రాలను పటిస్తూ.. రోజంతా గడవడం వల్ల చాలా మంచి జరుగుతుంది. తొలి ఏకాదశి రోజున భక్తులు ఉపవాసం పాటిస్తున్నందున అన్నం తినకూడదు. అంటే ఉపవాసం ఉండాలని అర్థం. పండ్లు, ఫలాలు, తాగితే ఏం కాదు. కాబట్టి ఆహారానికి మాత్రమే దూరంగా ఉంటే మంచిది. ఏకాదశి రోజున విష్ణు మంత్రాలను పఠించడానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. మనం పఠించే విష్ణు మంత్రం మీకు ఏకాదశి ఫలాలను అనుగ్రహిస్తుంది. ఇలా చేయడం వల్ల మంచి జరుగుతుంది. విష్ణు ఆరాధన చేసుకొని పుణ్యంతో పాటు మోక్షం పొందవచ్చని పురణాలు సూచిస్తున్నాయి.

# నేడు అంతర్జాతీయ న్యాయ దినోత్సవం

అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని "అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ దినోత్సవం" అని కూడా పిలువబడుతుంది. దీనిని ప్రపంచ వ్యాప్తంగా జూలై 17 న జరుపుకుంటారు. దీనిని అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ వ్యవస్థకు గుర్తింపుగా జరుపుకుంటారు. నేపథ్యం: ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగకూడదన్న సూత్రము న్యాయవ్యవస్థకు పునాది. అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ ఏర్పాటుకు గుర్తింపు చర్యగా ప్రతిఏటా ప్రపంచవ్యాప్తంగా "జూలై 17" న అంతర్జాతీయ న్యాయదినోత్సవం జరుపుకుంటున్నారు. ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ సృష్టికి కారణమయిన ఒడంబడిక 'రోమ్ స్టాట్యు' వార్షికోత్సవము కారణముగా జూలై 17 వ తేదీని ఇంటర్నేషనల్ జస్టిస్ డే కోసం ఎంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ రోజున అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ ను ప్రోత్సహిస్తూ ముఖ్యంగా ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టుకు మద్దతుగా అనేక కార్యక్రమాలు చేపడతారు. చరిత్ర ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ (ఐ.సి.సి.) రోమ్ స్టాట్యు పదవ వార్షికోత్సవం సందర్భంగా 2008 లో ఇంటర్నేషనల్ జస్టిస్ డేను సెలబ్రేట్ చేశారు. ఐ.సి. సి. అసాధారణ సేవల్ని గుర్తిస్తూ మరింత ప్రశాంత ప్రపంచసృష్టికి, మరింత న్యాయానికి అనువుగా ఎల్లలులేని న్యాయాన్ని నొక్కిచెప్పడానికి గాను ఇంటర్నేషనల్ జస్టిస్ డేని ప్రకటించారు. జూలై 17 తేదీన ఇంటర్నేషనల్ జస్టిస్ డేగా ప్రకటిస్తూ తీర్మానిస్తూ సంతకాలు చేసిన తొలి ఏకైక మేయర్ గా పోర్ట్ ల్యాండ్ మేయర్ – టామ్ పాటర్ నిలిచిపోయారు". ఒకరి హక్కుల్ని ఒకరం పరస్పరం కాపాడుకోలేక పోతే, మన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరం, వాటిని బహుశా ఎవరూ కాపాడలేకపోవడం సంభవించే సమయం రాగలదని నేను ప్రగాఢముగా విశ్వసించే వ్యక్తిని" అని మేయర్ టామ్‌పాటర్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ సమానత్వం, సమాన న్యాయము ఉండాలని అభిప్రాయపడ్డారు. సుమారు 150 దేశాలు సభ్యులు చేరారు. అంతర్జాతీయ న్యాయానికి ఐ.సి.సి ఎంతగానో తోడ్పడుతుంది. టెర్రరిజం పెచ్చుమీరిన ఈ రోజుల్లో అన్నిదేశాలు కూడగట్టుకొని న్యాయాన్ని కాపాడేదే మానవ మనుగడ ప్రశాంతంగా అహింసామార్గములో పయనించడానికి వీలుపడుతుంది.





రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం హైదరాబాద్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

# కష్టాల కొలిమిలో కౌలు రైతులు

### పంట వేసింది మొదలు నష్టాలే భూ హక్కులు లేకపోవడంతో తిప్పలు

నిజామాబాద్,జూలై16: కౌలురైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర రంగాలకు చెందిన వారికి వ్యవసాయం చేసే ఆసక్తి లేకపోవడంతో పాటు సాగు కష్టాలను ఎదుర్కొనే పరిస్థితులు లేక తమ భూములను కౌలుకు ఇచ్చేస్తుంటారు. ప్రభుత్వం ఎకరాకు రూ.5వేల చొప్పున రెండు విడతలుగా అందిస్తున్న రైతుబంధు సాయం పట్టాదారైన రైతుల ఖాతాల్లోనే జమ అవుతోంది. పంటను సాగు చేసిన కౌలు రైతు పేరు ఎక్కడా లేకుండా పోయింది. ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధులో కౌలు రైతు ఊసే లేకపోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. పంటలు సాగు చేసి ఎరువులు, కలుపు తీయాల్సిన పరిస్థితుల్లో పెట్టుబడి కోసం ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. బ్యాంకులు సైతం కౌలు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. గతంలో కౌలు రైతులకు రుణ అర్హత కల్గిన కార్డులను జారీ చేసేవారు. కొత్తగా జారీ చేసిన డిజిటల్ పాస్ పుస్తకాల్లో పట్టాదారు పేరు మినహా ఇతర కాలం ఎక్కడా లేదు. దీంతో కౌలు రైతులకు శాశ్వతంగా అడ్డుకట్టపడింది. పెరుగుతున్న పెట్టుబడులు రోజురోజుకూ పంట పెట్టుబడులు పెరుగుతున్నాయి. సొంత భూములు లేక కౌలుపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులను ప్రభుత్వం గుర్తించడం లేదు. పంటసాగు పెట్టుబడి కోసం ప్రభుత్వం నుంచి సహకారం అందక, పండించిన పంట అధికారికంగా అమ్ముకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. భూ యజమానులకు మాత్రంముందుగానే చేతికి అందుతోంది. కష్టపడి పనిచేసే రైతులకు ఎక్కడా సహాయం అందడం లేదు. వ్యవసాయమే తప్ప ఇతర పని చేయలేని కౌలు రైతులు ఏడాదంతా కష్టపడి పండించిన పంట తీసుకున్న అప్పులు, వాటి వడ్డీకే సరిపోతోంది. కౌలు డబ్బులు కాకుండా రైతు కుటుంబ సభ్యుల కష్టం పోనూ ఎరువులు, విత్తనాలకు అధికంగా పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. ఈ వానాకాలం సీజన్‌లో అయినా కౌలు రైతులను గుర్తించి అర్హత కార్డులు ఇచ్చి ప్రభుత్వం బ్యాంకు రుణాలు అందించేలా చూడాలని కౌలు రైతులు కోరుతున్నారు. అమ్ముకోవడానికి సైతం తిప్పలుకౌలు రైతులకు పంట అమ్ముకోవడానికీ తిప్పలు తప్పడం లేదు. ప్రభుత్వం ప్రతీ సీజన్‌లో ఏ రైతు ఎంత విస్తీర్ణంలో ఏయే పంటలు సాగు చేస్తున్నారు. అనే వివరాలను వ్యవసాయ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. అధికారులు సైతం పట్టా పాసు పుస్తకం ఉన్న రైతుల వివరాలను మాత్రమే ఆన్‌లైన్ చేస్తున్నారు. తమకు రైతుబంధు సాయం

ఎక్కడరాదో అన్న భయంతో పంట సాగు చేయకుండా పట్టా పాసుపుస్తకం ఉన్న భూ యజమానులు సైతం కౌలు రైతు పంటను తమపేరున నమోదు చేసుకుంటున్నారు. వివరాలు అన్ని భూ యజమాని పేరిట ఉండడంతో కౌలు రైతు పండించిన పంట విక్రయించే సమయానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. కౌలు రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలు, సీసీఐ కేంద్రాల వద్ద విక్రయించేటప్పుడు భూయజమాని వివరాలు ముందస్తుగా ఉండడంతో వారి ఖాతాల్లో పంట విక్రయానికి సంబంధించి సొమ్ము జమ అవుతోంది. తిరిగి వారి ఖాతాల్లో నుంచి తీసుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తోంది. దీంతో కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వరంగల్ డిక్లరేషన్‌కు భిన్నంగా మార్గదర్శకాలు

### రుణమాఫీ నిబంధనలపై ఎంపి అరుణ మండిపాటు

హైదరాబాద్,జూలై16(ఆర్ఎన్ఎ): రేవంత్ సర్కార్ విడుదల చేసిన రుణమాఫీ మార్గదర్శకాలపై పార్లమెంట్ సభ్యురాలు డీ.కే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... రుణమాఫీ అమలులో కాంగ్రెస్ మరోసారి రైతులను మోసం చేసిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటలను మర్చిపోయి ఇప్పుడు షరతులు అంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఇలాంటి నిబంధనలు లేకుండా ఇస్తామన్నారని... ఇప్పుడేమో రేషన్ కార్డు ఉంటేనే ఇస్తామంటూ లేనిపోని కండిషన్స్ అంటున్నారన్నారు. ఎన్నికలకు ముందు మోసపూరిత హామీలతో ఓట్లేయించుకున్నారని.. ఇప్పుడు అమలు చేయమంటే మార్గదర్శకాల పేరుతో మమ అనిపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి షరతులు ఉండవు అని ఆనాడు చెప్పినోళ్లు ఇప్పుడు అమలు చేయమంటే జిల్లాలు తిరిగి సూచనలు తీసుకుంటున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్ ఇచ్చినప్పుడు ఇలానే జిల్లాల వారీగా ఎందుకు ప్రజల సలహాలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఆగస్టు 15 వరకు టైం తీసుకున్నారని... ఆరు గ్యారంటీలు అంటూ ఇప్పటికే ప్రజలను కాంగ్రెస్ నిండా ముంచిందన్నారు. ఏ ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. ఒక్క ఆర్టీసీ బస్‌లో ఫ్రీ ప్రయాణం అంటున్నప్పటికి.. ఆ ఫ్రీ బస్‌తో కూడా మహిళలు హ్యాపీగా లేరన్నారు. ఇప్పటి వరకు రూ. 4000 పెన్షన్ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ మాటల గారడీ చేస్తోంది తప్పితే.. రేవంత్ సర్కారు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. ఆరోజు బీజేపీ స్పష్టంగా ఇదే విషయాన్నీ చెప్పినా నమ్మలేదన్నారు. కాంగ్రెస్ ప్రభిత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పుర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేసే వరకు కాంగ్రెస్‌ను వదిలే ప్రసక్తే లేదని అన్నారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేసే వరకు రైతుల తరపున బీజేపీ పోరాడుతుందని.. అప్పటి వరకు రేవంత్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు.

# తమిళనాడులో దారుణ ఘటన

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి హత్య

చెన్నై,జూలై16(: తమిళనాడులోని కడలూరు జిల్లాలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు హత్యకు గురయ్యారు. గుర్తు తెలియని వ్యక్తులు ముగ్గురినీ హతమార్చి, వారి శవాలకు నిప్పంటించారు. ఓ ఇంట్లో దుర్గంధం రావడం గమనించిన చుట్టుపక్కల వారు... పోలీసులకు సమాచారం ఇవ్వగా, విషయం వెలుగుచూసింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ... కడలూరు జిల్లా కారామణికుప్పం ప్రాంతానికి చెందిన కమలీశ్వరి (60) అనే వితంతువుకు ఇద్దరు కుమారులు. పెద్దకుమారుడు సురేంద్రకుమార్ (42) కాకినాడలో ఉండగా, రెండో కుమారుడు సుగంధకుమార్ (40) హైదరాబాద్‌లో ఐటీ సంస్థలో పనిచేస్తున్నాడు. పది రోజుల క్రితం సుగంధకుమార్ తన తొమ్మిదేళ్ల కుమారుడు నిశాంత్‌కుమార్‌తో కారామణికుప్పం వచ్చాడు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం కమలీశ్వరి నుంచి దుర్వాసన రావటంతో చుట్టుపక్కల వారు నెల్లికుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇంటి తాళం పగులగొట్టి లోపలకు వెళ్ళి చూడగా.. వేర్వేరు గదుల్లో కమలీశ్వరి, ఆమె కుమారుడు సుగంధకుమార్, మనవడు నిశాంత్‌కుమార్ వళ్లంతా కాలి శవాలుగా పడి వున్నారు. ఆ గదుల్లో అక్కడక్కడా రక్తపు మరకలు ఉండటంతో ఆ ముగ్గురినీ గుర్తు తెలియని వ్యక్తులు హత్యచేసి నిప్పంటించి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఇలా తాళం వేసిన ఇంటిలో శవాలుగా లభించడంతో కారామణికుప్పంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నెల్లికుప్పం పోలీసులు మృతదేహాలను కడలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి హంతకుల ఆచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. పోలీసులు ఇంటి తాళం పగులగొట్టి లోపలకు వెళ్ళి చూడగా.. వేర్వేరు గదుల్లో కమలీశ్వరి, ఆమె కుమారుడు సుగంధకుమార్, మనవడు నిశాంత్‌కుమార్ వళ్లంతా కాలి శవాలుగా పడి వున్నారు. ఆ గదుల్లో అక్కడక్కడా రక్తపు మరకలు ఉండటంతో ఆ ముగ్గురినీ గుర్తు తెలియని వ్యక్తులు హత్యచేసి నిప్పంటించి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఇలా తాళం వేసిన ఇంటిలో శవాలుగా లభించడంతో కారామణికుప్పంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నెల్లికుప్పం పోలీసులు మృతదేహాలను కడలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి హంతకుల ఆచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం యత్నం

హైదరాబాద్, జూలై 16, (న్యూస్ పల్స్) తెలంగాణ నార్నర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీ ఎన్పీడీసీఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) కర్నాటి వరుణ్ రెడ్డి విద్యుత్తు సంబంధ సమస్యలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. టీజీ ఎన్పీడీసీఎల్ పరిధిలో వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నారు.విద్యుత్తు అంతరాయాలను తగ్గించడంతో పాటు అందుబాటులో ఉన్న సాంకేతికను అందిపుచ్చుకునేందుకు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే టీజీ ఎన్పీడీసీఎల్ పరిధిలో అస్సెట్ మ్యాపింగ్ ట్రాకింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. సంస్థ పరిధిలోని అన్ని 33 కేవీ, 11 కేవీ స్తంభాలకు యూనిక్ పోల్ నెంబర్ పెయింటింగ్ ప్రక్రియను ప్రారంభించారు.ఈ పద్ధతితో విద్యుత్తు సంబంధ సమస్యలు తొందరగా పరిష్కరించేందుకు అవకాశం ఉండటంతో పాటు అంతరాయాలను అరికట్టే వీలుంటుందని సీఎండీ కర్నాటి వరుణ్ తెలిపారు. ఈ మేరకు ఇప్పటికే ఎన్ పీడీసీఎల్ ఆఫీసర్లు, సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.టీజీ ఎన్పీడీసీఎల్ లో అస్సెట్ మ్యాపింగ్ వల్ల స్తంభాల వారీగా పెట్రోలింగ్ సులభంగా చేపట్టే అవకాశం ఉంటుందని సీఎండీ వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేగాకుండా మెయింటెనెన్స్ ను కూడా ఎప్పటికప్పుడు ట్రాక్ చేసే వీలు ఉంటుందని తెలిపారు. అంతరాయాలు, ట్రాన్స్ ఫార్మర్ల వైఫల్యాలు కూడా ట్రాక్ చేసుకునే సౌల్యభ్యం ఉంటుందని పేర్కొన్నారు.ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఆ పోల్ నెంబర్ ద్వారా అక్కడి లొకేషన్ మ్యాపింగ్ తెలుసుకునే ఆస్కారం ఉంటుందని, వెంటనే అక్కడికి వెళ్లి సమస్యను త్వరితగతిన పరిష్కరించవచ్చని వెల్లడించారు. దీని ద్వారా అంతరాయాల సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చని, ముందస్తు సమాచారం తెలుసుకోవడానికి, సమస్యలు ఏర్పడక ముందే గుర్తించడానికి ఎంతో దోహద పడుతుందని సీఎండీ వివరించారు.కరెంట్ పోల్స్ కు యూనిట్ నెంబర్ కేటాయింపు ప్రక్రియ వేగంగా సాగుతోందని, ఇప్పటివరకు సుమారుగా 1,862 ఫీడర్లకు నెంబరింగ్ ప్రక్రియ పూర్తయ్యిందని సీఎండీ వరుణ్ రెడ్డి తెలిపారు. వాటి డిజిటలైజేషన్ తో పాటు ప్రీ మాన్సూన్ ఇన్ స్పెక్షన్ కూడా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మిగతా ఫీడర్లను రాబోయే రెండు నెలల సమయంలో పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని సీఎండీ వివరించారు.ప్రీ మాన్సూన్ ఇన్ స్పెక్షన్ (పీఎంఐ) లో భాగంగా ముందస్తు విద్యుత్ లైన్ల నిర్వహణ కార్యక్రమం చేపట్టి, ఎప్పటికప్పుడు పీఎంఐ ఆప్ లో వివరాలు అప్ లోడ్ చేస్తున్నట్లు తెలిపారు. పోల్ నెంబర్ పెయింటింగ్ ద్వారా అస్సెట్ మ్యాపింగ్ చేసిన అన్ని రకాల విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లను సమయానుసారంగ నిర్వహణ చేపట్టడంతో పాటు అప్ గ్రేడ్ చేసేందుకు కూడా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ ప్రక్రియ తద్వారా సమస్యలను పరిష్కరించడం, అంతరాయాల సమయాన్ని తగ్గించడంతో పాటు వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సరఫరా అందించేందుకు పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరింత సాకేంతికతకు అందుబాటులోకి తీసుకు వచ్చి విద్యుత్తు సంబంధ సమస్యలపై స్పెషల్ ఫోకస్ పెట్టనున్నట్లు సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వివరించారు.

# యువజంట బలవన్మరణం

నిజామాబాద్, జూలై 16 నిజామాబాద్ జిల్లాలో యువజంట బలన్మరణానికి పాల్పడింది. దంపతులు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. తమపై బంధువులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదని తెలియజేస్తూ వీడియో చిత్రీకరించి, ఆ సెల్ఫీ వీడియోను పోలీసులకు పంపించారు. అనంతరం ప్రాణాలను తీసుకున్నారు. వారిని కాపాడేందుకు పోలీసులు ఎంత ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. ఈ దారుణ ఘటన నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం ఫకీరాబాద్–మిట్టాపూర్ మధ్యలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండలం హెగ్డోలికి చెందిన అనిల్ (28), అదే మండలానికి చెందిన శైలజ (24)కు ఏడాది కిందట వివాహమైంది. ఎంతో సాఫీగా సాగిపోతున్న వీరి కాపురంలో బంధువులు చిచ్చుపెట్టారు. ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూకు వెళ్తున్నట్లు దంపతులిద్దరూ కుటుంబీకులకు చెప్పి, సోమవారం ఇంటి నుంచి వెళ్లారు. అనంతరం తాను గతంలో ఓ తప్పు చేశానని, దాన్ని భర్త క్షమించినా బంధువులు సూటిపోటి మాటలతో చిత్రహింసలకు గురిచేస్తున్నారని దంపతులు ఇద్దరూ సెల్ఫీ వీడియోను చిత్రీకరించారు. వారు తమపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తట్టుకోలేక ఇద్దరం గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంటున్నట్లు వీడియో చిత్రీకరించారు. అనంతరం ఈ వీడియోలను కోటగిరి ఎస్సై సందీప్‌కు పంపారు.ఈ వీడియో చూసిన ఆయన వెంటనే నవీపేట ఎస్సై యాదగిరిగౌడ్‌కు వీడియోతోపాటు వారి సెల్‌ఫోన్ నంబరు పంపి, అప్రమత్తం చేశారు. దంపతులు ఆత్మహత్య చేసుకునేందుకు గోదావరి వద్దకు వస్తున్నట్లు వీడియోలో చెప్పారు. ఆ సమాచారం ప్రకారం స్థానిక పోలీసులు బాసర వంతెన దగ్గరకు వెళ్లి మాటువేశారు. ఎంత గాలించినా జాడ కనిపించలేదు. దీంతో బాధితుల ఫోన్ నంబరును ట్రాక్ చేయగా ఫకీరాబాద్–మిట్టాపూర్ మధ్య ఉన్నట్లు తెలిసింది. వెంటనే నవీపేట ఎస్సై గుర్తించి అక్కడికి చేరుకునేటప్పటికే ఆలస్యమైంది. అనిల్, శైలజ.. ఇద్దరి మృతదేహాలు రైలు పట్టాలపై కనిపించాయి. దీనిపై కేసు నమోదు చేసుకుని, దర్యా?ప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. యువ దంపతులు ఆత్మహత్యతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు

# నవీపేట్ మండలంలో విషాదం

### రైలుకింద పడి దంపతుల బలవన్మరణం

నిజామాబాద్,జూలై16: నవీపేట్ మండలంలోని విషాదం నెలకొంది. ఫక్రాబాద్ రైల్ పట్టాలపై బార్యా భర్తలు ఆత్మహత్య చేసుకున్నారు. మృతులు పొత్తంగల్ మండలంలోని హెగ్‌డోలీ గ్రామానికి చెందినవారు. అనీల్ , శైలజ అనే దంపతులు చనిపోయే ముందు సెల్ఫీ వీడియో తీసి బంధువులకు, కోటగిరి పోలీసులకు పంపించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు లోకేషన్‌ను ట్రేస్ చేశారు. ఆ పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకి లభించలేదు. చివరికి ఫకీరాబాద్ మిట్టపల్లి రైల్వేలైన్‌లో ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. తాము ఆత్మహత్య చేసుకోడానికి తమ పిన్ని కారణమని శైలజ తెలిపింది. తన అత్త మామలు ఎలాంటి తప్పు చేయలేదని వారిని ఇబ్బంది పెట్టకూడదని విజ్ఞప్తి చేసింది. తమ పిన్ని తనపై తప్పుడు ప్రచారం చేస్తోందని శైలజ ఆవేదన వ్యక్తం చేసింది. వివాహానికి ముందు తప్పుడు పని చేసినట్లు ఆమె ఒప్పుకుంది. ఆ విషయం తన భర్తకు కూడా తెలుసునని, తన తప్పును అంగీకరించి తనను వివాహం చేసుకున్నాడని, అయినా తమ పిన్ని తనపై దుష్ప్రచారం చేస్తోందని.. ఎంత చెప్పినా వినకుండా ప్రచారం చేస్తోందని దీంతో మనస్తాపం చెంది ఇద్దరం ఆత్మహత్య చేసుకుంటున్నామని శైలజ తన సెల్ఫీ వీడియోలో పేర్కొంది.

# సినిమా తీరు

## హిట్ సినిమా సీక్వెల్ లో క్రేజీ స్టార్...!



కార్తీ హీరోగా పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో వచ్చిన 'సర్దార్' భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. 2022 లో విడుదల అయిన సర్దార్ మూవీ సూపర్ హిట్ నేపథ్యంలో అప్పటి నుంచి కూడా సీక్వెల్ గురించిన చర్చలు జరుగుతూనే ఉన్నాయి. దర్శకుడు మిత్రన్ సీక్వెల్ ఉంటుందని ప్రకటించడం, ఇటీవల షూటింగ్ కూడా మొదలు పెట్టడం జరిగింది. సర్దార్ ను ఒక మీడియం రేంజ్ సినిమాగా రూపొందించిన మిత్రన్ సర్దార్ 2 ను మాత్రం భారీ బడ్జెట్ తో రూపొందిస్తున్నాడు. భారీ స్టార్ కాస్టింగ్ తో పాన్ ఇండియా మూవీగా ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు సమాచారం అందుతోంది. తమిళ స్టార్ నటుడు ఎస్ జే సూర్య ఈ సినిమా షూట్ లో జాయిన్ అయ్యాడు. పొట్టి గౌనులో తెలుగు బుల్లి తెర బాంబ్ దర్శకుడిగా ఎన్నో సూపర్ హిట్స్ ను దక్కించుకున్న ఎస్ జే సూర్య ఈ మధ్య కాలంలో నటుడిగా చాలా బిజీ అయ్యాడు. ఏడాదికి నాలుగు అయిదు సినిమాల్లో నటిస్తూ బిజీ బిజీగా ఉన్నాడు. తాజాగా ఇండియన్ 2 తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. త్వరలో గేమ్ ఛేంజర్ సినిమాతో రాబోతున్న విషయం తెల్సిందే. ఇప్పుడు సర్దార్ 2 సినిమాలో కూడా నటిస్తూ ఉన్నాడు. సూర్య ఇప్పటికే విలక్షణ నటుడు అనే ట్యాగ్ లైన్ ను సొంతం చేసుకున్నాడు. కార్తీ కి గట్టి పోటీ ఇచ్చే విలన్ పాత్ర లో సూర్య ను చూడబోతున్నామని తమిళ మీడియా వర్గాలతో పాటు చిత్ర యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. ఈ మధ్య కాలంలో సీక్వెల్స్ కి మంచి స్పందన లభిస్తోంది. ఇలాంటి సమయంలో మిత్రన్ సూపర్ హిట్ మూవీ 'సర్దార్' కి సీక్వెల్ ను చేయడం చాలా మంచి పరిణామం అంటూ ఇండస్ట్రీ వర్గాల వారితో పాటు తమిళ సినీ ప్రేమికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. స్పై థ్రిల్లర్ కాన్సెప్ట్ తో ఈ సినిమా రూపొందుతున్నట్లు చిత్ర యూనిట్ సభ్యులు ఆఫ్ ది రికార్డ్ తెలియజేశారు.

## త్రివిక్రమ్.. ఈ విషయంలో నమ్మొచ్చు..

భారతీయ ఇతిహాసాలు, పురాణాల్ని ఒకప్పుడు సినిమాల రూపంలో తెరపై చూపించారు. అయితే అప్పటి దర్శకులు పుస్తకాలలో ఉండే ఒరిజినల్ కథలకి కొంత కల్పితం జోడించి ప్రేక్షకులని ఆకట్టుకునేందుకు ఇంటరెస్టింగ్ డైలాగ్స్ జోడించి ప్రెజెంట్ చేసేవారు. ఇతిహాసాలలో లేని కథలని కూడా తెరపై ఆవిష్కరించి నిజమని నమ్మించారు. అలా వచ్చి సూపర్ సక్సెస్ అందుకున్న చిత్రం మాయాబజార్. ఈ మూవీ టాలీవుడ్ లో ఎవర్ గ్రీన్ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అలాగే దానవీరసూరకర్ణ సినిమాలో కర్ణుడిని హీరోగా చూపించారు. పొట్టి గౌనులో తెలుగు బుల్లి తెర బాంబ్ ఆ సినిమా చూసిన తర్వాత కర్ణుడి క్యారెక్టర్ ని చాలా మంది ఇష్టపడటం మొదలుపెట్టారు. ఇప్పటికీ కూడా ఒకప్పుడు తీసిన పౌరాణిక సినిమాల ప్రభావం ప్రజల మీద ఉంది. వాటిలో ఉన్న కథలని వాస్తవం అని నమ్ముతూ ఉంటారు. అయితే గత కొన్నేళ్లుగా ఇతిహాసాల మీద ప్రజలకి అవగాహనా పెరుగుతుంది. ప్రవచనకర్తలు, పండితుల కారణంగా అసలు వ్యాస మహర్షి రాసిన ఇతిహాసాలలో ఉన్నదేంటి? సినిమాల ద్వారా ప్రజలలోకి వెళ్ళింది ఏంటి అనే విషయాలపై స్పష్టత పెరిగింది. అలాగే ఈ ఇతిహాసాలు, పురాణాలు హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న గ్రంథాలుగా ఉన్నాయి. వీటిని దృశ్యరూపంలో ఆవిష్కరించినపుడు గ్రంథాలలో ఉన్నది ఉన్నట్లు చూపించాలనే డిమాండ్స్ పెరుగుతున్నాయి. దర్శకులు ఏ మాత్రం సినిమాటిక్ లిబర్టీ తీసుకొని ఫిక్షనల్ ఎలిమెంట్స్ జోడించిన యాక్సప్ట్ చేయడం లేదు. ఆదిపురుష్ మూవీపై ఎంత వివాదం అయ్యిందో అందరికి తెలిసిందే. అలాగే కల్కి సినిమాలో కర్ణుడిని హీరోగా చూపించడాన్ని చాలా మంది



వ్యతిరేకించారు. ఇతిహాసాలని తెరపై ఆవిష్కరించడం కత్తిమీద సాములాంటిది. ఇప్పుడు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ నెక్స్ట్ అల్లు అర్జున్ తో చేయబోయే సినిమాని మైథాలజీ ఆధారంగానే తెరకెక్కిస్తున్నారంట. నిజానికి త్రివిక్రమ్ ప్రతి కథలో కూడా రామాయణం, మహాభారతం అంశాలని సందర్బోచితంగా డైలాగ్స్ రూపంలో వాడుతారు. ఈ సారి ఏకంగా మైథాలజీ కథాంశంతో మూవీ చేయాలని అనుకుంటున్నారు. కల్కి సినిమా విషయంలో ఇతిహాసాన్ని కరెక్ట్ గా రిప్రజెంట్ చేయడంలో నాగ్ అశ్విన్ కొంత తడబడ్డారనే టాక్ వచ్చింది. అయితే త్రివిక్రమ్ శ్రీనివాస్ వాటిని ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లుగా ఒరిజినాలిటీ మిస్ కాకుండా చూపించగలరా అనే ప్రశ్న ఇప్పుడు వినిపిస్తోంది. త్రివిక్రమ్ శ్రీనివాస్ కి ఇతిహాసాల మీద మంచి పట్టుంది. అలాగే అతని సినిమాలలో హీరోల క్యారెక్టర్స్ ని కూడా ఇతిహాసాల రిఫరెన్స్ తో డిజైన్ చేస్తారు. డైలాగ్స్ పై త్రివిక్రమ్ కి ఉన్న పట్టు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. కచ్చితంగా అతను సరైన కథని పట్టుకొని తెరపై ఆవిష్కరిస్తే అద్భుతంగా నేరేట్ చేయగలడనే మాట వినిపిస్తోంది. అతని బలం కథనం, సంభాషణలు. ఆ రెండు బాగుంటే మూవీ ఆటోమేటిక్ గా పబ్లిక్ కి కనెక్ట్ అవుతుందని సినీ విశ్లేషకులు అంటున్నారు.

## వ్యాయామం చేయడానికి ఇదే బెస్ట్ టైమ్ అంటున్న పరిశోధనలు..ఈ సమయంలో వ్యాయామం చేస్తే ఆయుష్షు పెరుగుతుంది..




ప్రస్తుతం మారుతన్న జీవనశైలి కారణంగా కష్టపడి పనిచేసేవారి సంఖ్య బాగా తగ్గిపోయింది. నేటితో పోల్చితే గతంలో మన పూర్వీకులు బాగా కష్టపడి శరీరానికి శ్రమ కల్పించే వారు. అలాంటి జీవన విదానంలో ఎవ్వరూ ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడేవారు కాదు. కానీ ఈ యాంత్రిక జీవన విధానంలో ప్రతిదీ మిషన్లే చేసి పెడుతుంటే, ఇక చేతికి పనులు ఎక్కడ?ఆరోగ్యకరమైన జీవనశైలికి క్రమం తప్పకుండా వ్యాయామం అవసరం.వృద్ధాప్యంలో ఆరోగ్యంగా ఉండాలన్నదే అందరి కోరిక. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే అందుకు ఆరోగ్యకరమైన జీవనశైలి చాలా ముఖ్యం. ఆహారపు అలవాట్లు మనకు తెలియకుండానే బరువు పెరగడం వంటి అనేక సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, బరువు తగ్గడానికి మరియు వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చాలా మంది ప్రతిరోజూ ఉదయం మరియు సాయంత్రం శారీరక శిక్షణలో నిమగ్నమై ఉండటం మనం చూడవచ్చు. యువకులు కూడా బరువు పెరగడం మరియు పొట్ట కొవ్వు వంటి శారీరక సవాళ్లను ఎదుర్కొంటున్నారు, కాబట్టి చాలా మంది ఉదయం మరియు సాయంత్రం పార్కులు మరియు బీచ్‌లలో వ్యాయామం చేస్తూ కనిపిస్తుంటారుఅయితే ఆరోగ్యంగా ఉండాలంటే మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారం, ద్రవాలుతీసుకోవడం, వ్యాయామం చేయడం వంటి అలవాట్లను మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ వ్యాయామాన్ని మార్చడానికి, రొటీన్ ఏమిటి లేదా ఏ సమయంలో వ్యాయామం చేయాలి అనే ప్రశ్న తరచుగా తలెత్తుతుంది. దీనిపై చాలా చర్చలు జరుగుతున్నా సరైన సమాధానం మాత్రం లేదు. అయితే ఏ సమయంలో వ్యాయామం చేయడం ఆరోగ్యానికి మేలు చేస్తుందో తాజా అధ్యయనంలో వెల్లడైంది.

ఇంకా ఈ అధ్యయనం ఏం చెబుతుందో ఇక్కడ తెలుసుకుందాం..గత సంవత్సరంలో ఒక అధ్యయనంలో, ఉదయాన్నే వ్యాయామం చేసే మహిళలు బొడ్డు కొవ్వును తగ్గించడంతో పాటు వారి రక్తపోటు కూడా తగ్గుతుంది. కానీ ఒక కొత్త పరిశోధన ద్వారా మరో కొత్త విషయం కనుగొనబడినది. ఈ పరిశోధన గురించి నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్‌లో ప్రచురించబడింది. ఉదయం లేదా సాయంత్రం వ్యాయామం చేయడంతో పోలిస్తే, మధ్యాహ్నం వ్యాయామం చేయడం ద్వారా అకాల మరణాలు మరియు అకస్మిక ప్రమాదం తగ్గుతుందని తేలింది.యాంజియోప్లాస్టీ అంటే ఏంటి? సుష్మితా సేన్ తీసుకున్న ఈ చికిత్స ఎంత వరకు ఉపయోగపడుతుంది? యాంజియోప్లాస్టీ అంటే ఏంటి? సుష్మితా సేన్ తీసుకున్న ఈ చికిత్స ఎంత వరకు ఉపయోగపడుతుంది?పరిశోధన ఏఐ బయోమెడికల్ డేటాబేస్‌లోని 92,000 మంది వ్యక్తుల ఆరోగ్యం మరియు జనాభా డేటాను అంచనా వేసింది, ఇది సుమారు 500,000 ఏఐ నివాసితుల కోసం ఆరోగ్య డేటాను కలెక్ట్ చేయబడినది. ఉదయం మరియు సాయంత్రం కాకుండా మధ్యాహ్నం వ్యాయామం చేయడం వల్ల అకాల మరణం నుండి రక్షణ పొందవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ అధ్యయన ఫలితాలు నేచర్ జర్నల్‌లో ప్రచురించబడ్డాయి.పరిశోధనలో పాల్గొన్నవారికి యాక్సిలరోమీటర్లు ఇవ్వబడ్డాయి, ఇది ఏడు రోజుల వ్యవధిలో వ్యక్తి ఎంత తరచుగా మరియు ఏ తీవ్రతతో వ్యాయామం చేశాడో కొలుస్తుంది. ఈసారి శాస్త్రవేత్తల బృందం చాలా సంవత్సరాల తర్వాత సహ భాగస్వాముల మరణ రికార్డులను చూసింది. సుమారు 3,000 మంది పార్టిసిపెంట్లు మరణించారని, మంది క్యాన్సర్‌తో మరణించారని కనుగొనబడింది.ఆశ్చర్యకరంగా, చాలా సమయం మితమైన లేదా తీవ్రమైన శారీరక శ్రమ చేసే పురుషులు మరియు మహిళలు (ఉదా. చురుకైన నడక) అరుదుగా వ్యాయామం చేసే వారి కంటే ఎక్కువసేపు మెలకువగా ఉంటారు. అలాగే, మధ్యాహ్నం వ్యాయామం మరియు దీర్ఘాయువు మధ్య మంచి సంబంధం ఉంది.ఏ సమయంలో ఎక్కువ శారీరక వ్యాయామం చేస్తున్నారు.. యాక్సిలరోమీటర్ల ద్వారా ఎలా చేస్తున్నారు. ఇందులో అనేక ఆశ్చర్యకరమైన పరిశోధన ఫలితాలు వెల్లడయ్యాయి. అంటే, చురుకైన నడక వంటి శారీరక శ్రమలో నిమగ్నమైన వ్యక్తులు అరుదుగా వ్యాయామం చేసే వారి కంటే ఎక్కువ ఆయుర్దాయం కలిగి ఉన్నారని కనుగొనబడింది. అదే సమయంలో, మధ్యాహ్నం సమయంలో వ్యాయామం చేసే వారి ఆయుర్దాయం కొంచెం ఎక్కువగా ఉందని అధ్యయనంలో పాల్గొన్న బృందం నివేదించింది. అదే సమయంలో మిగతా సమయాలతో పోలిస్తే మధ్యాహ్న సమయంలో గుండెపోటు రావడం తక్కువని చెప్పిన పరిశోధకులు.. ఈ రెండూ యాదృచ్ఛికంగా కలిసొస్తాయని సూచించారు.

## 35...చక్కనైన చీరకట్టుతో నివేదా థామస్

తెలుగు సినిమాలలో గృహిణి పాత్రలలో ఒకప్పటి స్టార్ హీరోయిన్స్ అందరూ నటించి మెప్పించారు. ముఖ్యంగా మధ్య తరగతి గృహిణి పాత్రలు అంటే రమ్యకృష్ణ, సౌందర్య లాంటి హీరోయిన్స్ వెంటనే గుర్తుకొస్తారు. ఆ పాత్రలకి అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో ఈ స్టార్ హీరోయిన్స్ వన్నె తెచ్చారు. ఒకప్పుడు మన తెలుగు సినిమా కథలు కూడా మధ్యతరగతి కుటుంబాల నేపథ్యంలో ఉండేవి.తగ్గట్లుగానే ఆ పాత్రలకి ప్రాణం పోసే హీరోయిన్స్ ని దర్శకులు ఎంపిక చేసుకునేవారు. వీరి తర్వాత లయ గృహిణి పాత్రలలో నటించి మెప్పించి. ఆమె తర్వాత మధ్యతరగతి కుటుంబాల నేపథ్యంలో మన దర్శకులు సినిమాలు చేయడం పూర్తిగా తగ్గించేశారు. అందుకు తగ్గట్లుగానే హీరోయిన్స్ ఎవరు కూడా అలాంటి పాత్రలలో కనిపించలేదు. అయితే రానా దగ్గుబాటి నిర్మాతగా సురేష్ ప్రొడక్షన్స్ లో 35 అనే మూవీని నిర్మించారు. పొట్టి గౌనులో తెలుగు బుల్లి తెర బాంబ్ ఈ చిత్రంలో మలయాళీ ముద్దుగుమ్మ నివేదా థామస్ అచ్చమైన తెలుగింటి మధ్యతరగతి గృహిణి క్యారెక్టర్ లో నటించింది. ఇప్పటికే ఈ మూవీ టీజర్ ప్రేక్షకుల ముందుకొచ్చి అందరికి కనెక్ట్ అయ్యింది. ఈ చిత్రంలో నివేదా థామస్ ఇద్దరు పిల్లల తల్లిగా నటించింది. పిల్లల చదువుల విషయంలో తల్లిదండ్రులు పడే ఇబ్బందులు, కుటుంబ బంధాలు, బాధ్యతలని ఈ సినిమాలో చక్కగా చూపించినట్లు కనిపిస్తోంది. నందకిషోర్ దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కింది. ఇదిలా ఉంటే ఇప్పటి వరకు మోడ్రన్ టచ్ ఉన్న అమ్మాయి పాత్రలలోనే నివేదా థామస్ చాలా సినిమాలలో కనిపించింది. అయితే మొదటి సారి సాధారణ మధ్యతరగతి గృహిణిగా సరస్వతి పాత్రలో ఆమె 35 చిత్రంలో కనిపిస్తోంది. చక్కనైన చీరకట్టుతో నిలువెత్తు తెలుగందంతో నివేదా థామస్ మెరిసిపోతోంది. ఒసరస్వతి క్యారెక్టర్ కి సంబందించిన ఇంటరెస్టింగ్ వీడియోని సరస్వతి నమస్తుభ్యం పేరుతో జులై 17న సాయంత్రం 4:35 గంటలకి రిలీజ్ చేస్తున్నట్లు పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో నివేదా థామస్ చక్కని చిరునవ్వుతో కాటన్ సారీలో నిండుగా కనిపిస్తోంది. ఆమె లుక్ ఇట్టే ఎట్రాక్ట్ చేస్తోంది. అలాగే 35 సినిమాపై క్యూరియాసిటీ కూడా క్రియేట్ చేస్తుంది. మన జీవితాలకి దగ్గరగా ఉండే కథలకి ఆడియన్స్ ఎప్పుడూ కనెక్ట్ అవుతారు. నివేదా థామస్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ 35 సినిమాలో కచ్చితంగా చూడొచ్చని మాట ఆమె ఫోటోలు, లుక్స్ చూస్తుంటే అర్ధమవుతోంది.

## అందానికే మరో అందం....






## రింకూ సింగ్ లేదా శివమ్ దూబే? శ్రీలంక పర్యటనకు వెళ్లేదెవరంటే..



గౌతమ్ గంభీర్ భారత జట్టుకు కోచ్‌గా మారాడు. మొదటి అసైన్‌మెంట్ శ్రీలంక పర్యటన. శ్రీలంకలో భారత్ మూడు టీ20, వన్డే సిరీస్ ఆడనుంది.త్వరలోనే టీమ్‌ను ప్రకటిస్తాం. ఈ రోజు ప్రకటించే అవకాశం ఉంది. జట్టు సెలక్షన్ కమిటీ హెడ్ అజిత్ అగార్కర్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఆధ్వర్యంలో నేడు సమావేశం జరగనున్నట్లు వినిపిస్తున్నాయి. టీ20 ప్రపంచకప్ తర్వాత జింబాబ్వేలో భారత్ ఐదు మ్యాచ్‌ల సిరీస్ ఆడి, 4-1 తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ జట్టులో చాలా మంది ఆటగాళ్లు శ్రీలంక పర్యటనకు వెళ్లనున్నారు. ప్రపంచకప్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. దీంతో శ్రీలంక టూర్‌కు వెళ్లే భారత స్క్వాడ్ ఎలా ఉంటుందోనని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.టీ20 ఫార్మాట్‌లో విరాట్, రోహిత్, జడేజా ఆడలేరు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా కూడా వన్డే సిరీస్‌లో విశ్రాంతి తీసుకోనున్నారు. అయితే, ప్రపంచకప్‌లో మిగిలిన సీనియర్ ఆటగాళు తిరిగి వస్తున్నారు. ఫలితంగా జింబాబ్వేలో బాగా ఆడడం గ్యారెంటీ కాదు. రియాన్ పరాగ్, తుషార్ దేశ్‌పాండే తొలి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయ్యారు. అభిషేక్ టీ20లో సాయి సుదర్శన్ బ్యాటింగ్ చేయలేదు. ధృవ్ జురెల్ కూడా ఆ కోణంలో దృష్టిని ఆకర్షించలేకపోయాడు. ఈ సిరీస్‌లో రిషబ్ పంత్ పునరాగమనం చేస్తే, సంజూ శాంసన్ రెండో కీపర్‌గా అవతరిస్తాడు.టీ20 సిరీస్ జులై 27 నుంచి ప్రారంభం కానుంది. ఆగస్టు 2 నుంచి వన్డే సిరీస్ ప్రారంభమవుతుంది. మూడు టీ20లు పల్లెకెలెలో జరగనున్నాయి. కొలంబోలో వన్డే మ్యాచ్‌లు ఉండనున్నాయి. అయితే, టీ20 జట్టు ఎలా ఉంటుంది? ఓపెనింగ్ కాంబినేషన్‌లో మొదటి ఎంపిక శుభమన్ గిల్, యస్వీ జైస్వాల్. రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ ప్రత్యామ్నాయాలు కూడా ఉన్నాయి. జింబాబ్వేలో పరిమిత అవకాశాలపై కూడా దృష్టి సారించింది. చివరి మ్యాచ్‌లో విశ్రాంతి తీసుకున్నారు. ఈ సిరీస్‌లో అభిషేక్ శర్మ అరంగేట్రం చేశాడు. సెంచరీతో ఆకట్టుకున్నాడు. బంతితో వికెట్ కూడా తీశాడు. అతను నిస్సందేహంగా చర్చకు వస్తాడు.జడేజా లేకపోవడంతో, అభిషేక్‌ను అక్షర్‌తో పాటు రెండవ స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్‌గా ఉంచవచ్చు. అలాంటప్పుడు రుతురాజ్ కూడా జట్టులో ఉండొచ్చు. రవి బిష్ణోయ్ స్పిన్ అటాక్‌లో కుల్దీప్‌తో కలిసి రాగలడు. నిలకడగా మంచి ప్రదర్శన కనబరుస్తోంది. యుజువేంద్ర చాహల్‌కు జట్టులో చోటు దక్కడం కష్టమే. సిరాజ్, అర్ష్‌దీప్‌లు పేస్ బౌలింగ్ కోటాలో ఉంటారు. హార్దిక్ పాండ్యా వీరితో జతకలిసే అవకాశం ఉంది. ప్రత్యామ్నాయ పేసర్‌గా మరొకరిని తీసుకుంటే, ముఖేష్ కుమార్, అవేష్ ఖాన్ మధ్య పోటీ ఉండొచ్చు. ముఖేష్ నిలకడగా రాణించాడు. అవేష్ బ్యాటింగ్ చేయి కూడా బాగుంది. గంభీర్ కోచింగ్‌లో కూడా ఆడాడు.శ్రేయాస్ అయ్యర్ మళ్లీ వన్డే జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. వన్డే ప్రపంచకప్‌లో బాగా ఆడాడు. స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో, అతను గాయం కారణంగా రెండు మ్యాచ్‌ల తర్వాత వైదొలగవలసి వచ్చింది. ఫిట్‌గా మారిన తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడమన్నందుకు బోర్డుపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. రంజీ ట్రోఫీ సెమీ ఫైనల్, ఫైనల్ ఆడినా.. అయితే, అతను బోర్డు సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి మినహాయించారు. ఐపీఎల్‌లో మంచి ప్రదర్శన చేశాడు. కెప్టెన్‌గా ఐఐఖీను ఛాంపియన్‌గా నిలిపాడు. ఈసారి వన్డే జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం బలంగా ఉంది. అదేవిధంగా లోకేశ్ రాహుల్ కూడా వన్డేల్లోకి రాబోతున్నాడు.అయితే, ఫినిషర్ పాత్రలో రింకూ సింగ్ వర్సెస్ శివమ్ దూబే ఫైట్ కొనసాగుతుంది. హార్దిక్ జట్టులో ఉండటంతో శివమ్‌కి అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ఎందుకంటే, అతను ప్రాథమికంగా ఆల్ రౌండర్‌గా ఉంచారు. ఫీల్డింగ్‌లోనూ వెనుకబడ్డాడు. ఫలితంగా రింకూ సింగ్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది.

### ఫీల్డర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు గెలుచుకున్న రింకూ సింగ్.. అవార్డు అందజేసిన వీవీఎస్ లక్ష్మణ్

హరారే: జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌ను గిల్ నేతృత్వంలోని టీమిండియా 4-1 తేడాతో కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ టోర్నీలో అద్భుతంగా ఫీల్డింగ్ చేసిన రింకూ సింగ్(ఖీతినిఎబీ ాతినిణష్త్ర)కు ఫీల్డర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు దక్కింది. తన ఎక్స్ అకౌంట్‌లో బీసీసీఐ దీనికి సంబంధించిన వీడియోను పోస్టు చేసింది. ఫీల్డింగ్ కోచ్ సుభాదీప్ ఘోష్.. సిరీస్‌లో ఫీల్డింగ్ గురించి మాట్లాడారు.భారత క్రికెట్ జట్టులో ఫీల్డింగ్ చాలా కీలకమైందని, ఈ రంగంలో మరింత మెరుగైన ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నించాలని, సంప్రదాయం ప్రకారం ఫీల్డింగ్ మెడల్ ఇస్తామని, ఫీల్డింగ్ ద్వారా ప్రభావాన్ని చూపిన ఆటగాడికి ఫీల్డర్ ఆఫ్ సిరీస్ అవార్డు దక్కుతుందని దిలీప్ తెలిపాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.